నేటి దినపత్రిక
సూర్య
బుధవారం
22 నవంబర్ 2023
పేజీలు 8
గుంటూరు పల్నాడు

రంగుల కూరగాయల వెనక విషతుల్యమైన రసాయనాల చరిత్ర ఉంది. కూరగాయల తోటలపై అడ్డుగోలుగా ప్రమాదకరమైన పురుగుమందులను. పిచికారి చేయడం వల్ల ప్రజా ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతిని గాలి, నీరు కలుషితమై అన్ని రకాల ప్రాణులు మృత్యువాత పడుతున్నాయి. పర్యావరణ మిత్రులు అంతరించి పోయాయి. నిత్యం కూరగాయ తోటలో ప్రమాదకరమైన మందులను పిచికారి చేయడం వల్ల ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రిపాలవుతున్నారు. కొంతమంది ప్రాణాలు కోల్పో తున్నారు. ప్రమాదం నుంచి బయటపడి బ్రతికినా అవిటి బతుకుతో కొందరు జీవచ్ఛవాలుగా మారుతున్నారు. దీనిపై శాస్త్రవేత్తలు పరిశోధన చేసినా అవి వెలుగులోకి రావడం లేదు..

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# కూర 'గాయాల'తో విషతుల్యం!?

- ప్రమాద ఘంటికలు మోగిస్తున్న పురుగుమందులు
- రంగుల కూరగాయల వెనుక రసాయనాలు
- సర్వేల్లో వెల్లడవుతున్న భయంకర నిజాలు
- చైతన్య పరచని అధికారులు











మార్కెట్లో విషపూరిత కూరగాయలు మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. భూగర్భ జలాలు ఒక ప్రక్క కలుషితం అవుతుంటే మరో ప్రక్క కూరగాయ తోటలను బ్రతికించుకునేందుకు ప్రమాదకరమైన పురుగుమందులను యదేచ్ఛగా వాడుతున్నారు. ఒకప్పుడు పరిశుద్ధమైన భూగర్భ జలాలు లభ్యమయ్యే ఉమ్మడి గుంటూరు జిల్లాలో నేడు భూగర్భ జలం కూడా కలుషితమైపోయింది. కృష్ణానదిపరీవాహక ప్రాంతాలో పండిస్తున్న కూరలుకూడావిషతుల్యంగామారుతున్నట్లు. ఆందోళనకర స్థితిలో లెటడ్ పరిణామం కూరగాయల్లో కనిపిస్తోంది. ఇది మూత్రపిండాలు, ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. విషతుల్యమైన కూరగాయలు వినియోగించడం వల్ల మెదడు సంబంధిత వ్యాధులు, చిన్నారులకు మానసిక రుగ్మతలు వచ్చే ప్రమాదం పొంచి ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక చోట్ల మురుగునీరు పరివాహక ప్రాంతాల్లో కలుషిత జలాలతో కూరగాయలు పండిస్తున్నారు. వీటిని ఎక్కువ రోజులు నిలవ ఉండేందుకు అక్రమ పద్ధతులు అవలంబించడంతో పాటు అధిక దిగుబడుల కోసం క్రిమిసంహారక ఎరువులు మిగతా 3వ పేజీలో



## టిడిపి, జనసేన కలయికతో..

# వైసిపి వ్యూహాత్మక ఎత్తుగడ

- వైసిపిలో సీట్ల మార్పు జరగబోతుందా..!?
- ఎంపిలను ఎమ్మెల్యేగా అవకాశం
- జిల్లాలో సిటింగ్ ఎమ్మెల్యేను ఎమ్మెల్సీగా మార్పు
- పల్నాడు జిల్లాలో అసెంబ్లీ సీటుపై కన్నేసిన మోదగుల
- వచ్చే ఎన్నికల్లో ఎంపి లావు చూపు ఎమ్మెల్యే పదవి వైపా..?



నేటి దిన పత్రిక సూర్య బ్యూరో,పల్నాడు జిల్లా

ప్రత్యర్థి బలకంటే బలహీతను పసిగట్టి వ్యూహాత్మక ఎత్తుగడలు వేసిన వాడే యుద్ధంలో విజయం వరిస్తుందన్న సూక్తి వైసిపి అధినేత,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి వర్తిస్తుందనటంలో ఏమాత్రం సందేహంలేదు.టిడిపి, జనసేన కలయికతో రాజకీయం మారుతుందన్న భావనతో వైసిపి వ్యూహాత్మక ఎత్తుగడ వేసింది. సామాజిక సమతుల్యతను పాటిస్తూ ముందుకు వెలితే విజయం వరిస్తుందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈనేపథ్యంలో ఇప్పటి వరకు ఒక రాజకీయం చేసిన జగన్ ఇక నుంచి ముంతు చూపు రాజకీయాలని తెర తీసినట్లు కన్పిస్తోంది.ఉమ్మడి గుంటూరు జిల్లాను ప్రాతిపధికగా తీసుకుని ఏ ఏ నియోజక వర్గఆలలో ఏ సామాచిక వర్గం అధికంగా ఉందో ఆయా ప్రాంతాలలో సిటింగ్‌లను మార్చే అవకాశం ఎక్కఉవగా ఉన్నట్లు సమాచారం అందులోంది.ఇందులో భాగంగా ఇప్పటి వరకు ఉన్న సిటింగ్‌లను కొందరికి స్థాన చలనం చేసే



అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. ఈనేపథ్యంలో పల్నాడు జిల్లాపై అనేక మంది కన్నేశారు.జిల్లాఓలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో రెండిపై స్థాన చలనం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు సమాచారం అందుతోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి వద్ద అనేక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది.ముఖ్యంగా పల్నాడు జిల్లాపై వస్తున్న నివేధికల ఆధారంగా అనేక మార్పులు చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయి.పల్నాడు జిల్లాలోని ఒక ఎమ్మెల్యేను ఈసారి బరినుంచి తప్పించి ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తామని దానికి సిద్దంగా ఉండమని చెప్పినట్లు సమాచారం అందులోంది.అదే విధంగా ఆయన స్థానంలో కొత్తవారికి అవకాశం కల్పిస్తారా..లేక ఇంకో ప్రాంతంలో ఉన్న సిటింగ్ ఎమ్మెల్యేను ఆ ప్రాంతానికి మారుస్తారా..అన్న చర్చ జిల్లాలో జోరుగా సాగుతున్నఆయి. అదే విధంగా ఒప్పటి వరకు నర్సరావుపేగఓట ఎంపిగా ఉనంష్ఠు లావు కృష్ణదేవరాయలు ఈ దపా ఎమ్మెల్యేగా వెళ్ళనున్నట్లు జిల్లాఓ చర్చ జరుగుతోంది. రాష్ట్రంలోనే మిగతా 3వ పేజీలో

## చంద్రబాబు బెయిల్‌ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో

# సీఐడీ పిటిషన్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు కు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై ఏపీ సీఐడీ మంగళవారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సీఐడీ సుప్రీంలో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది. ఈమేరకు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినట్టు ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తెలిపారు. హైకోర్టు తీర్పు న్యాయసమ్మతం, చట్ట సమ్మతం కాదని పొన్నవోలు అన్నారు. చంద్రబాబుకు బెయిల్ ఇవ్వటం దురదృష్టకరమన్నారు. స్కిల్ కేసులో అవకతవకలపై తగిన సాక్ష్యాధారాలు సమర్పించినా హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదన్నారు. అందుకే సుప్రీంకోర్టును ఆశ్రయించామని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ కేసులో చంద్రబాబుకు సోమవారం హైకోర్టు బెయిలు మంజూరు చేసింది. చంద్రబాబు, తెదేపా ఖాతాలకు నిధులను మళ్లించారనేందుకు సీఐడీ ఎలాంటి ప్రాథమిక ఆధారాలూ సమర్పించలేకపోయిందని హైకోర్టు తేల్చిచెప్పింది. ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నప్పుడు చంద్రబాబుకు రిమాండ్ విధించాలని అభ్యర్థించక ముందే తగిన ఆధారాలను సేకరించి ఉండాల్సిందని అభిప్రాయపడింది. నిధులు తెదేపా ఖాతాలోకి చేరాయనేందుకు దర్యాప్తు సంస్థ (సీఐడీ) వద్ద ఆధారాలేవీ లేవని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని దర్యాప్తు లోపంగా భావిస్తున్నామని పేర్కొంది. ఇప్పటికే సుప్రీంకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పు పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే.

## పలువురికి "కన్నా" పరామర్శ



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:సత్తెనపల్లి నియోజకవర్గం, రాజుపాలెం మండలం, కోటనెమలిపురి గ్రామానికి చెందిన ముప్పూరి మల్లయ్య అనారోగ్య కారణాలవల్ల గుంటూరు జనరల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నాలక్ష్మీనారాయణ మంగళవారం హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం కన్నా లక్ష్మీనారాయణ కట్టమూరు గ్రామానికి చెందిన మాగంటి ఆంజనేయులు ప్రమాదానికి గురై గుంటూరు ఆదిత్య మల్టీ స్పెషల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని, హాస్పిటల్ కు వెళ్లి ఆయనను పరామర్శించారు.

## బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు



వినుకొండ, మేజర్‌న్యూస్: బాలల జాతీయ సంపద వారి హక్కులను కాపాడడం మన అందరి బాధ్యత నవంబర్ 14 నుండి నవంబర్ 21 వరకు అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో భాగం గా మండలం పెద్ద కంచర్ల జడ్పీహెచ్ స్కూల్ నందు వారోత్సవాల ముగింపు ను ఏర్పాటు చేయటం జరిగి నది .కార్యక్రమానికి గ్రేడ్ వన్ సూపర్వైజర్ శ్రీలత, అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి రాధిక, హాజరైనారు సూపర్వైజర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల వడంబడిక ప్రకారం బాలలకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, బాలలకు కల్పించారు. ఏ బిడ్డ కూడా జీవించకుండా చనిపోకూడదు పిల్లలకు అన్నివేళలా రక్షణ కల్పించాలి అన్నీ కార్యక్రమాలలోనూ వారిని భాగస్వామ్యం చేసి సర్వతో ముఖాభివృద్ధి కి అందరూ పాటుపడాలని కోరారు. ఫేస్ బుక్ ట్విట్టర్ ఇన్స్టాగ్ వాట్సాప్ చాటింగ్ ఇవన్నీ ఉపయోగించేటప్పుడు జాగ్రత్త పడాలి పిల్లలకు చెప్పొద్దు అందువలన సైబర్ నేరాలను బారిన పడకుండా ఉండవచ్చు అని చెప్పారు బాల్య వివాహాలు అరికట్టాలి అని అందరూ కూడా చదువుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి అంగనవాడి టీచర్స్ ఏఎన్ఎం ఆశా వర్కర్స్ స్కూల్ టీచర్స్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సమావేశానికి భారీగా తరలింపు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: నరసరావుపేట జమీందార్ ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న పల్నాడు జిల్లా బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనేందుకు సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి. మాజీ మంత్రివర్యులు. కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వ ర్యంలో మంగళవారం నియోజకవర్గంలోని బీసీ నాయ కులు, కార్యకర్తలు వివిధ వాహనాలలో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు వాహనాలలో సత్తెనపల్లి లోని "కన్నా" ఆఫీస్ వద్దకు చేరుకొని అక్కడినుండి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. సదస్సుకు తరలి వెళ్లిన వారిలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తౌరటి వెంకట్రావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు చిన్నబోయిన రాఘవరావు యాదవ్, ఆరేపల్లి కొండలు, తుమ్మల ఏడుకొండలు, నల్లగోర్ల నరసింహారావు, ఓర్సు శ్రీహరి, ఓర్సు శ్రీనివాసరావు, నాయకులు ఉన్నారు.

# మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం



మాచవరం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం చెన్నాయపాలెం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు సింగరయ్య చౌదరి మాట్లాడుతూ నవరత్న పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారు అన్నారు. ఇళ్ళు లేనివారికి పట్టాలు, పింఛన్లు పెంపు, చేయూత, అమ్మ ఒడి, పథకాలు సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజల ఖాతాల్లోకి వెళ్తున్నాయన్నారు. నాడు నేడు, రైతు భరోసాలాంటి పథకాలు కూడా లబ్ది పొందుతున్నారన్నారు.రాబోయే ఎన్నికల్లో మరలా వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు సింగరయ్య చౌదరి,ఎంపీడీఓ వరప్రసాద్,ఎంపీపీ దారం అమ్ములమ్మ లచ్చి రెడ్డి,ఎంపీపీ 2 షేక్ సైదా,సర్పంచ్ లు ఎం మంగమ్మ రామకోటయ్య,పట్టె రామిరెడ్డి,రేగులగడ్డ సర్పంచ్ లు జక్కుల కొండలు స్వామి,పిడుగురాళ్ల యార్డ్ డైరెక్టర్ లు వీర్ల కాసమ్మ, సుబ్బారావు,ముండ్లపాటి రాము,వైస్సార్ పార్టీ కన్వీనర్ లు గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది వాలంటీర్ లు పాల్గొన్నారు.

# మిరపలో తెగుళ్లను ప్రాథమిక దశలోనే నివారించాలి



రెంటచింతల, మేజర్‌న్యూస్: మండలంలో మిరప పంటలను సాగు చేస్తున్న రైతులు తెగుళ్ల బెడదను ఎదుర్కొంటున్న దృష్ట్యా సాగులో వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని గురజాల ఉద్యాన శాఖ అధికారి వై.మోహన్ అన్నారు. మండలంలోని పసర్లపాడు,పాలువాయి,రెంటాల గ్రామాల్లో ఉన్న మిరప పంటలను ఆయన మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు వ్యవసాయ సూచనలు చేశారు.పంట ప్రస్తుతం పూత, కోత దశలో రైతులు తెగుళ్ల బెడదను ఎదుర్కొంటున్నారన్నారు. తెగుళ్లను ప్రాథమిక దశలోనే నివారించాలని రైతులకు సూచించారు. మిరప పంటలో ప్రస్తుతం ఎక్కువగా పూత ఈగ, రసం పీల్చే పురుగులు తదితర తెగుళ్ల సమస్య ఉందన్నారు. ఈ పూత ఈగ ఆకుల కింది భాగంలో ఆశించి ముడుచుకుపోవడం రసం పీల్చే పురుగులు వృద్ధి చెంది పంటను నష్టపరుస్తాయన్నారు. రసం పీల్చు, తెల్ల దోమ,పేను బంక, తామరబంక పురుగుల నివారణకు ఎకరాకు ట్రైజోఫాస్ 250 మిల్లీలీటర్లు పిచికారి చేసిన వారం రోజులకు500మి.లీ క్లోరిపైరిఫాస్ లేదా 400 మి.లీ కార్బోసల్ఫాన్ పిచికారి చేయాలని సూచించారు.పూత ఈగ ఉధృతి ఎక్కువైనప్పుడు నివారణ చర్యలు చేపట్టినా ఫలితం ఉండదు కాబట్టి పురుగు సోకిన కాయలను కోసి పడేసి నాశనం చేయాలన్నారు. పంటల పరిశీలనలో ఆయన వెంట వ్యవసాయ సిబ్బంది నందిని, తిరుపతి నాయక్, లక్ష్మారెడ్డి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కుల గణనపై అవగాహన కార్యక్రమం




పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు మున్సిపల్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందికి,వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ షమీ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చాక 1931లో కులగణన జరిగిందన్నారు.అప్పట్లో దేశవ్యాప్తంగా 52% ఓ బీసీలు ఉన్నట్లు తేల్చారన్నారు. 2011లో కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం సామాజిక, ఆర్థిక,కుల జన గణన చేపట్టిందన్నారు.ఇప్పుడు మన రాష్ట్రంలో కులగణన చేపట్టిందన్నారు. ఒక మొబైల్ అప్లికేషన్ ద్వారా ప్రాంతం,కులం, కుటుంబ సభ్యులు, వృత్తి, వార్షికాదాయంతదితర ప్రశ్నలుంటాయన్నా రు.ముందుగా ప్రజలను కలిసి సర్వే చేయడం వలన ప్రభుత్వ పథకాలు ఏమీ పోవనీ, సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని చెప్పాలన్నారు. కుటుంబ సభ్యులలో ఎవరైనా బయో మెట్రిక్ వేసి వివ రాలు తీసు కోవాలని, వారు అందుబాటులో లేని ఎడల ఓటీపీ ద్వారా పూర్తి చేయాలన్నారు. ఈ సర్వే వలన ప్రజల కు ఎంతో మేలు చేకూరుతుందనీ అవగాహన కల్పిం చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ వెంకటేశ్వర్లు, సత్తెనపల్లి మున్సిపల్ కమిషనర్ షమీ, మున్సిపల్ చైర్మన్ కొత్త కొత్త వెంకట సుబ్బా రావు, వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, కౌన్సిలర్లు బంగారు రెడ్డి, వాసుదేవ రెడ్డి,తురక ముక్కంటి, రాష్ట్ర బీసీ నాయ కులు కుందుర్తి గురవాచారి,జూలకంటి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# మిర్చి పంటలను పరిశీలించిన ఉద్యాన అధికారి సురేష్



వెల్దుర్తి, మేజర్‌న్యూస్: వెల్దుర్తి మండలం మండాది గ్రామంలోని మిరప పంట పొలాలను మాచర్ల ఉద్యాన అధికారి యన్. సురేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నల్ల తామర పురుగు నివారణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వారికి వివరించారు. ఎకరాకు 200 కేజీల వేప పిండి భూమిలో వేయాలని, దీనివలన తామపురుగు యొక్క కోశస్త దశలను నియంత్రించవచ్చని, పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు 10000 పిపియం వేప నూనెను ఒక లీటరుకు రెండు మిల్లీలీటర్లు చొప్పున కలుపుకొని పిచికారి చేయాలన్నారు. నత్రజని ఎరువులను అధిక మోతాదులో వాడకూడదని, ఎరువుల వాడకంలో సమతుల్యత పాటించాలని తెలియజేశారు. పసుపు రంగు, నీలిరంగు జిగురు అట్టలను ఎకరాకు 50 నుంచి 60 చొప్పున పొలంలో అక్కడక్కడ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అంతేకాకుండ పురుగు మందులైన అసిటామప్రిడ్ రెండు గ్రాములు లేదా థయోమిథాగ్జామ్ 0.5 గ్రాములు లేదా స్పైరో మెసిఫెన్ 1 మి.లీ. లీటర్ నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేయాలన్నారు. మొక్కలలో సూక్ష్మ పోషకాల లోపం ఉన్నట్లు గమనించినట్లయితే ప్రతి 20 రోజులకు ఒకసారి ఫార్ములా-4 ను ఐదు గ్రాములు లీటర్ నీటికి చొప్పున కలుపుకొని పిచికారి చేయాలన్నారు. బొబ్బర తెగులు ఆశించిన పొలాల్లో నివారణ కొరకు తెగులు ఆశించిన మొక్కలను ప్రారంభ దశలోనే పీకి కాల్చివేయాలన్నారు మరియు వైరస్ వ్యాపింపజేసే తెల్ల దోమను నివారించుకోవాలన్నారు. తెల్ల దోమ నివారణకు అఫీడో పైరాపెన్ ఒక లీటర్ నీటికి 2 ml చొప్పున పిచికారి చేయాలని, గట్ల మీద కలుపు లేకుండా చూసుకోవాలని తెలిపారు. కాయకుళ్ళు మరియు కొమ్మ కుళ్ళు గమనించినట్లయితే దాని నివారణకు ట్రిఫ్లాక్సీ స్ట్రోబిన్ మరియు టెబుకొనజోల్ కలిగి ఉన్న తెగులు మందులను ఒక లీటర్ నీటికి 2.5 గ్రాముల చొప్పున కలుపుకొని పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండాది విహెచ్ఎ చంద్రశేఖర్, మిరప రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో బైకుల వేలం



మాచవరం మేజర్ న్యూస్ , నవంబర్ 21 - అక్రమ మద్యం రవాణాలో పట్టుబడిన వాహనాలను ఎస్సై సమీర్ భాషా ఆధ్వర్యంలో వేలం వేయడం జరిగింది. 9 బైకులు,2 ఆటోలు వేలం వేయడం జరిగింది.

## మాచవరంలో కులగణన కార్యక్రమం



మాచవరం మేజర్‌న్యూస్ ఆంధ్రప్రదేశ్ కులగనన కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా మాచవరం మండలం తురకపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమం... ఈ కార్యక్రమానికి హాజరైన మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ సిహెచ్ సింగరయ్య.. జడ్పిటిసి జై శివ యాదవ్.. ఎంపీపీ దారం అమ్ములమ్మ లక్ష్మీరెడ్డి.. రాష్ట్ర సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు ఈ గ్రామ సర్పంచ్ షేక్ అల్లాబక్ష మాచవరం ఎంపీడీవో వరప్రసాద్ తోపాటు కార్యాలయం సిబ్బంది సచివాలయం అధికారులు సిబ్బంది వాలంటీర్లు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సైదులుకు ఘన నివాళులర్పించిన టీడీపీ నేతలు



మాచవరం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులగడ్డ గ్రామానికి చెందిన బాణావత్ సైదులు నాయక్ అనారోగ్య కారణాలతో మృతి చెందారు. టిడిపి నేతలు యడ్లపల్లి రామారావు, డాక్టర్ నరసింహారావు, జమ్మిగుంపుల వెంకటేశ్వర్లు, పలువురు సీనియర్ నాయకులు సైదులు మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

## మండలంలో "ఉపాధి"పనుల గుర్తింపు



నూజండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో 2024-2025 సంవత్సరానికి గానూ ఉపాది హామీ పనులు గుర్తింపు ప్రక్రియలో భాగంగా మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డ్వామా పీడీ గంగవరపు జోసఫ్‌కుమార్ హాజరై ఉపాధి పనుల గుర్తింపుకు తగు ఆదేశాలు జారీ చేశారు. రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, వాటర్ షెడ్ సంబంధిత పనులను గుర్తించాలని ఆయన ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 100 రోజులు పని కల్పించాలని తెలిపారు. ఆధార్ ట్రాన్సాక్షన్ తిరస్కరణ, 90 రోజుల పనిదినాలపై పీడీ సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరభద్రాచారి, ఏపీవో కట్టా నాగేశ్వరరావు, టి.ఏ.లు సతీష్, సింగయ్య, సువర్ణబాబు, భాస్కరరెడ్డి, బి.ఎఫ్.టి.లు అంజి నాయక్, శ్రీనివాసులు, ఉపాది హామీ సిబ్బంది, ఫిల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి,జనసేన కలయికతో.. వైసిపి వ్యూహాత్మక ఎత్తుగడ

(మొదటి పేజీ తరువాయి)

అత్యంత వేగంగా పనులు చేయించడమేకాకుండా, సమస్య ఎక్కడ ఉందో అక్కడకు వెళ్ళి సమస్యను పరిష్కరించే ఎంపి లావు కృష్ణదేవరాయలుకు రాష్ట్రంలో మంచి పేరు సాధించుకున్నారు. ప్రతిపక్షం సతం అభిమానించే ఎంపిలలో లావు కృష్ణదేవరాయలు ఒకరు. అయితే ఈ సారి ఆయన జిల్లాలో ఏదో ఒక సీటుపై ఎమ్మెల్యేగా రంగంలో దించాలని ముఖ్యమంత్ర తీఇభావిస్తున్నట్లు సమాచారం అందుతోంది.అయితే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్ నేరుగా ఎంపికి చెప్పినట్లు తెలుస్తోంది. నీవు ఎమ్మెల్యేగా వెళతావా..ఎంపిగా పోటీ చేస్తావా..?నిర్ణయం నీదే చెప్పమని ముఖ్యమంత్రి చెప్పినట్లు సమాచారం అందుతోంది.

**ఎంపిగా గుంటూరుకు చెందిన ప్రముఖ వైద్యుడు..?**

ఎంపి లావు కృష్ణదేవరాయలు ఒక వేళ ఎమ్మెల్యేగా పోటీచేయాలని భావిస్తే ఆయన స్థానంలో మరొకరిని రంగంలోకి దించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రత్యామ్నాయంగా గుంటూరుకు చెందిన ప్రముఖ వైద్యుడిని రంగంలోకి దించనున్నట్లు సమాచారం. మారుతోన్న రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు.2019 ఎన్నికల్లో జిల్లాను ఏ విధంగానైతే కైవశం చేసుకున&ఆనరో అదే విధంగా 2024 ఎన్నికల్లో సతం అదే విధంగా జిల్లాను కైవశం చేసుకోవాలని ముఖ్యమంత్రి సరికొత్త వ్యూహాన్ని అమలు చేసే అవకాశం ఉంది.

**పల్నాడు జిల్లాలో అసెంబ్లీ సెగ్మెంటుపై కన్నేసిన 'మోదుగుల'..!**

మాజీ ఎంపి, వైసిపి నేత మోదుగుల వేణుగోపాలరెడ్డి పల్నాడు జిల్లాలోని అసెంబ్లీ సెగ్మెంటును ఆశిస్తున్నట్లు సమాచారం అందులోంది. ఇప్పటికే ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళినట్లు సమాచారం. అయితే పరిస్థిని,మారిన రాజకీయాలకు అనుగుణంగా ఆయనకు సీటు కేటాయించే అవకాశాన్ని అధిష్టానం పరిశీలించనున్నట్లు తెలుసోంది.గతంలో ఆయన నర్సఆరావు పేట ఎంపి ఉన్నప్పుడు అనేక నియోజవకర్గఆలలో పరిచయాలు అధికంగా ఉన్నాయి. దీనిని పరిగణలోకి తీసుకుని అసెంబ్లీ సీటు ఆశిస్తున్నట్లు సమాచ4వఆరం అందుతోంది. ఏది ఏమైనా పల్నాడు జిల్లాలో భారీ మార్పులకు వైసిపి శ్రీకారం చుట్టబోతున్నట్లు సమాచారం అందుతోంది.వైసిపి అనుసరించే ఈ ఫార్ములాతో మళ్ళీ జిల్లాలో పాగా వేసే అవకాశాలు ఎక్కఉవగా ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# మత్స్యకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి

## జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో మత్స్య సంపదను అభివృద్ధి చేయడంతో పాటు మత్స్యకారులను ఆదుకునేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని సంక్షేమ కార్యక్రమాలను చిత్త శుద్ధితో అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం మత్స్యకార దినోత్సవం సందర్భంగా ప్రకాశం బ్యారేజీ వద్ద చేప పిల్లలను కృష్ణా నదిలో వదిలే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , శాసన మండలి సభ్యులు మురుగుడు హనుమంత రావు , శాసన సభ్యులు ఆళ్ళ రామకృష్ణ రెడ్డి తో కలసి పాల్గొన్నారు. స్థానిక మత్స్యకారులతో కలసి చేప పిల్లలను కృష్ణా నదిలో వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మీడియా వారితో మాట్లాడుతూ గుంటూరు జిల్లాలో మత్స్య సంపద వృద్ధి చేయడానికి ఉన్న ప్రధాన కేంద్రం ప్రకాశం బ్యారేజీ వద్ద ఉన్న కృష్ణా నది



అన్నారు. ఈ సంవత్సరం ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నదిలో 25 లక్షల చేప పిల్లలను వదలాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామని, తొలి విడతగా 17 లక్షల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందన్నారు. మత్స్య సంపద చాలా విలువైనదని, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సైతం మత్స్య ఆహారం చాలా పౌష్టికరమైనదని తెలిపిందన్నారు. ప్రజలకు నాణ్యమైన మత్స్య ఉత్పత్తులను అందించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు..

సముద్రంలో వేటకు వెళ్ళే వారికి డీజిల్ సబ్సిడీని , వేట నిషేధ కాలంలో మత్స్యకార భరోసాను అందించి ఆర్థికంగా ఆదుకుంటున్నారన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద వదులుతున్న 25 లక్షల చేప పిల్లలు బాగా వృద్ధి చెందిన తరువాత మత్స్యకారులు పట్టుకొని మంచి ఆదాయం పొందడం , ప్రజలకు చేప ఉత్పత్తుల ద్వారా మంచి పౌష్టికాహారం అందేలా అవకాశం కల్పించాలన్నారు. మత్స్యకారులు తగినంతగా వృద్ధి చెందని చేపలను పట్టుకోకుండా మత్స్య శాఖాధికారులు నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవీంద్ర రావు, జిల్లా మత్స్య శాఖాధికారి గాలి దేముడు , ఆప్కో ఛైర్మన్ గంజీ చిరంజీవి, తహశీల్దార్ నాగిరెడ్డి , మత్స్య శాఖ ఉద్యోగులు , మత్స్యకారులు పాల్గొన్నారు.

# మురుగునీరు పంట కాలువల్లో కలవకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

**గుంటూరు. జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మంగళగిరి – తాడేపల్లి పరిధిలోని మురుగునీరు పంట కాల్వల్లో కలవకుండా ప్రత్యామ్నయ మార్గాల ద్వారా తరలించేందుకు లేదా శుద్ధి చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికలను నీటిపారు దలశాఖ, ఇరిగేషన్ డ్రైనేజీ విభాగం, ఎంటీఎంసీ అధికారులు సమన్వయంతో సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం సాయంత్రం తాడేపల్లిలోని ఎంటీఎంసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, శాసనమండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు, శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణా రెడ్డి తో కలసి ఎంటీఎంసీ పరిధిలోని మురుగునీరు నిర్వహణ పై చేపట్టాల్సిన చర్యలపై ఎంటీఎంసీ, నీటిపారుదలశాఖ , ఇరిగేషన్ డ్రైనేజీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంటీఎంసీ పరిధిలోని మురుగునీరు తరలిం చేందుకు లేదా శుద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై పూర్తి స్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అంశాల ప్రకారం మురుగునీరు నిర్వహణపై క్షేత్రస్థాయిలో ఎంటీఎంసీ, నీటిపారుదల శాఖ, డ్రైనేజీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంయుక్తంగా పరిశీలించి పూర్తి స్థాయిలో ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. సమావేశంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ నిర్మల్ కుమార్, ఇరిగేషన్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, ఈఈ మల్లిఖార్జునరావు, రేపల్లే డివిజన్ ఇరిగేషన్ డ్రైనేజీ ఈఈ వెంకటరత్నం, డీఈ ఎంకెవి ప్రసాద్, ఎఈ వనిత, తహశీల్దారు నాగిరెడ్డి, ఎంటీఎంసీ టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# కూర 'గాయాల'తో విషతుల్యం!?

(మొదటి పేజీ తరువాయి)

వినియోగి స్తున్నారు. దీంతో అవి సహజ గుణం కోల్పోతున్నాయి. కూర గాయలు, పండ్లు నిల్వలో తేడా ఉండటం, వాటిని వినియోగించిన ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

**పోషకాల గనిగా స్వచ్ఛ కూరగాయలు**

సాధారణంగా కూరగాయల్లో విటమిన్లు, ప్రోటీన్ల లాంటి పోషక పదార్థాలు ఉంటాయి. కానీ, దేశవ్యాప్తంగా పలు మార్కెట్లలో అమ్ముతున్న కూరగాయల్లో మాత్రం విష ప్రభావం ఉంటున్నట్లు తెలుస్తోంది. మానవ తప్పిదాల కారణంగా ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయి. కలుషితమైన జలం కూరగాయల్లోకి పాకుతోంది. వివరాల్లోకి వెళితే.. నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చేసిన ఓ పరిశోధనలో భయంకరమైన నిజాలు వెలుగుచూశాయి. దేశవ్యాప్తంగా పలు పరీవాహక ప్రాంతాల్లో పండిస్తున్న కూరగాయల్లో భారీ స్థాయిలో 'లెడ్' పరిమాణం ఉందని నిర్ధరించారు. వీటిని దీర్ఘకాలికంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్, అవయవాలు దెబ్బతినడం, మూత్ర పిండాలు, ఊపిరితిత్తులు, మెదడు సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తేల్చారు. చిన్నపిల్లల్లో మానసిక సమస్యలు సైతం తలెత్తే ముప్పు ఉంది. పంటపొలాలు, వ్యవసాయ క్షేత్రాల నుంచి తెచ్చిన ఈ కూరగాయలను కొన్నిచోట్ల ప్రజల్లోనూ, మరి కొన్నిచోట్ల ఏసి గోడౌన్ లోను ఎక్కువ కాలం నిలువచేసి మార్కెట్లకు ప్ర తరలిస్తున్నారు. అక్కడి నుంచి వారాంతపు సంతలు, వీధుల్లోని చిన్న చిన్న దుకాణాలకు వీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణాల్లో ఉండే ప్రజానీకం వీటిని ఎక్కువ శాతం వినియోగిస్తున్నారు. ఆయా మార్కెట్ల నుంచి సేకరించిన కూరగాయలను పరీక్షించి చూడగా.. కొత్తిమీర, పాలకూరల్లో సాధారణ స్థాయిని మించి లెడ్ ఉన్నట్లు చెబుతున్నారు. కూరగాయల్లో లెడ్ పరిమాణం ఒక కిలోకి 2.5మి.గ్రా ఉండాల్సి ఉండగా.. కొన్నిచోట్ల.మాత్రం 2.8మి.గ్రా నుంచి గరిష్ఠంగా 7 మి.గ్రా వరకు ఉందట. లెడ్ మినహా నికెల్, క్యాడ్మియం, మెర్క్యురీ మాత్రం సాధారణ స్థాయిలోనే ఉన్నట్లు పరిశోధనల్లో తేలింది. పెయింట్, పాలిథీన్, ఆటోమొబైల్ విడిభాగాలల కాల్పుల వల్ల నదీ జలాల్లో, భూగర్భ జలాల్లో లెడ్ పరిమాణం పెరుగుతుండొచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ప్రజలు విషాన్నే ఆహారంగా తీసుకునే పరిస్థితి దాపురించింది. ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు ఇలా అన్నింటిపై అధిక దిగుబడుల కోసం యథేచ్ఛగా పురుగు మందులను వాడుతోండటంతో వాటిని తీసుకునే వారు పలు వ్యాధుల భారిన పడ్తున్నారు. సేంద్రీయ వ్యవసాయంపై రైతులు ద ష్టి సారిస్తూ, పురుగు మందుల వాడకాన్ని తగ్గించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైన ఉంది. మార్కెట్‌లో ఆకుకూరలు, బెండకాయ, టమాటా, మిర్చి, క్యాలిఫ్లవర్, వంకాయ ఇలా అన్ని రకాల కూరగాయలు కొనుగోలు చేసే ముందు ఓసారి వాసన చూస్తే వాటిపై పిచికారి చేసిన రసాయనాల అవశేషాలు గుప్పుమంటాయి. వీటిని కంటితో గుర్తించలేరు.. వాటిని నీటిలో కడగకుండా వంట చేశారా.. ఇక అంతే.. ఆహారం కాస్తా విషతుల్యంగా మారుతుంది. ప్రస్తుతం కూరగాయలు పండించే రైతుల దిగుబడుల కోసం ఏదేచ్ఛగా క్రిమి సంహార మందులను వాడుతున్నారు. ప్రస్తుతం కూరగాయలు, పండ్లను పండించడం కోసం ఎంతటి విష తుల్యమైనా వ్యాపారులు, రైతులు వాడేస్తున్నారు.. వారికి ప్రజారోగ్యం కంటే ధనార్జనే అధికంగా మారింది. ఇష్టారాజ్యంగా పురుగు మందులను వాడేస్తూ కూరగాయలను, పండ్లను పండిస్తున్నారు. తక్కువ సమయంలో వాటిని మార్కెట్‌కు తరలిస్తే డబ్బులను ఆర్జిస్తూ.. ప్రజల ఆరోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు.. డబ్బులు ఇచ్చి ఆరోగ్యాన్ని నాశనం చేసుకునేలా వ్యాపారులు పురుగు మందులతో కూరగాయలు, పండ్ల వ్యాపారం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ప్రతి మనిషి రోజుకు 280 గ్రాముల కూరగాయలు ఆహారంగా తీసుకోవాలి. ప్రస్తుతం 120 గ్రాముల నుంచి 140 గ్రాముల వరకు తీసుకుంటున్నారు. పల్లెలలో 50 శాతం కూడా కూరగాయలు ఉత్పత్తి కావడం లేదు. కూరగాయల ఉత్పత్తుల అత్యవసరం దృష్ట్యా సాగవుతున్న వాటిని రక్షించుకునేందుకు.. దిగుబడిని పెంచుకునేందుకు రైతులు విచక్షణా రహితంగా పురుగు మందులను వినియోగి స్తున్నారు. పరిమితికి మించి పురుగు మందుల అవశేషాలు వాడటం వలన భయంకరమైన వ్యాధులు వచ్చే ఆవకాశాలు ఉన్నాయి. జిల్లాలో సేంద్రియ సాగు విధానం సక్రమంగా ఆమలు కాకపోవడం వల్ల ప్రతి ఏటా రూ.కోట్లలో పురుగుల మందు వ్యాపారం కొనసాగుతోంది. దీనిలో సింహభాగం కూరగాయల తెగుళ్ల నివారణకే వినియోగిస్తున్నారు. దీంతో జిల్లా వాసులు కూరగాయలను కొనడం వలన సరికొత్త ఆరోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు.

**పండ్లు, కూరగాయల్లో విషతుల్యాలు**

తాజా కూరగాయలతో పాటు పండ్లలోనూ పురుగు మందుల అవశేషాలు ఉంటున్నాయి. వీటిని ఆహారం ద్వారా తీసుకున్నవారు నాడీ సంబంధ వ్యాధులు, క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని వైద్యులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. పాలకూర, గోంగూర, తోటకూర, మెంతి, బెండ, టమాట, వంకాయ, క్యాబేజీ, క్యాలిఫ్లవర్ పంటలకు తెగుళ్ల బెడద ఎక్కువగా ఉంటుంది. దీంతో విషపూరితమైన రసాయనాలను పిచికారీ చేసి రోజు విడిచి రోజు ఆకు కూరలు, కూరగాయలను మార్కె ట్‌కు తరలిస్తు న్నారు. వాటిని తినడంతో తరచూ దగ్గు, జలుబు, తలనొప్పి, నీరసం వంటి లక్షణాలు పురుగు మందులు వినియోగించిన ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు తినడం వల్ల వస్తున్నట్టు వైద్యులు పేర్కొంటున్నారు. నిగనిగలాడే కూర గాయలు, పండ్లలోనూ విషతుల్యాలు ఉంటున్నా యంటున్నారు. వాటిని ఇష్టంగా కొని ఆరోగ్య పరంగా కష్టాన్ని తెచ్చుకునే పరిస్థితులు నెలకొ న్నాయి. ఇందుకు ప్రధాన కారణం ఈ పంటలు సాగు చేసే రైతులు పురుగు మందులు వాడటమేనని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**చైతన్యం ఏదీ..**

రైతులు పండించే కూరగాయ పంటలకు సలహాలు, సూచనలు, సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పించే అధికారులు పూర్తిస్థాయిలో లేరు. దీంతో వారు పంటలకు ఆశిస్తున్న తెగుళ్లు, చీడ పీడల నివారణకు, అధిక దిగుబడులను పెంచుకునేందుకు రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడుతున్నారు. పెస్టిసైడ్ దుకాణాల వారు ఇచ్చిందే వాడటం తప్ప వారికి వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు సస్య రక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తున్న దాఖలాలు అంతంత మాత్రమే. అధికారులు రైతులను చైతన్య పరిచి ప్రత్యామ్నాయ విధానాలతో పంటలను సాగు చేయించాల్సిన బాధ్యత అధికార యంత్రంగాంపై ఉంది. ఇందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందించాలి. అప్పుడే ఈ విధానంలో మార్పు వస్తుంది. కోసే ముందు పిచికారి చేయొద్దు కూరగాయల మొక్కలపై పురుగు కనిపించినా, తెగులు కనిపించినా హెక్సాకొనజోల్, మోనోక్రోటోఫాస్, ఇథియాన్, సైపర్‌మిత్రిన్, క్లోరిఫైరీఫాస్, ఎసిఫేట్ వంటి మందులను రైతులు పిచికారి చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల పురుగు మందు అవశేషాలు కూరగాయలపై ఉంటాయి. పంట కోసే పదిరోజుల ముందు ఈ మందులను చల్లకూడదు. మొక్క మెత్తదనం కోసం, కాయసైజు పెరగడం కోసం సేఫ్, కాల్షియం, నైట్రోజన్, మెగ్నీషియం, బోరాన్ ఉండే సూక్ష్మ పోషక ఎరువులను వాడతారు. వీటి ప్రభావం తక్కువ్కైనా వారం పాటు రసాయన అవశేషాలుకూరగాయలపై ఉంటాయి. వ్యవసాయం, ఉద్యాన శాఖ అధికారుల సూచనల కన్నా పురుగుమందుల దుకాణాల డీలర్లు చెప్పే మందులకు రైతులు అధిక ప్రాధాన్యం ఇస్తుండటం విచారకరం. అవగాహన శూన్యం సేంద్రియ విధానంలో కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నా వారు పెద్దగా ద ష్టి సారించటం లేదని అధికారులువాపోతున్నారు. గ్రామాల్లో రైతులకు చెప్పినా ఎవరూ పట్టించు కోవడం లేదని వారు పేర్కొంటున్నారు. పురుగు మందులు పిచికారీ చేస్తే వాటి ప్రభావం 10 నుంచి 15 రోజుల వరకు కూరగాయలపై ఉంటుంది. ఈవిషయంలో కొనుగోలు దారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. వ్యాధులు వచ్చే అవకాశం రసాయన ఎరువులు, పురుగు మందులు పిచికారీ చేసిన కూరగాయలు తినడం వల్ల ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. విషతుల్యమైన కూరల వల్ల నాడివ్యవస్థ, నరాల వ్యవస్థ దెబ్బతింటుంది.. కాలేయం పనితీరు పాడయ్యే అవకాశం ఉంటుంది. మూర్ఛ వచ్చే ఆవకాశం ఉంటుంది. రోగ నిరోధక శక్తి తగ్గిపోయి చిన్నచిన్న వ్యాధులకు కూడా శరీరం తట్టుకోదు. తరచూ జలుబు, తలనొప్పి వస్తుంది. నీరసంగా ఉంటుంది. కొన్ని మందుల వల్ల క్యాన్సర్ వంటివి కూడా సోకే ప్రమాదం ఉంది. ఇలాంటి వ్యాధులనుంచి బయట పడేందుకు ఇంట్లో కూరలు వండే సమయంలో కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

**ఈ జాగ్రత్తలు పాటించాలి**

- కూరగాయలను వండే ముందు నాలుగైదుసార్లు మంచినీటితో కడగాలి.
- ఉప్పు ద్రావణంలో కొద్ది నిమిషాలు ఉంచడం వల్ల క్రిములు పోతాయి. తర్వాత మళ్లీ మంచినీటితో శుభ్రం చేయాలి.
- అవకాశముంటే కూరగాయలు, పండ్లు పైపొరను తొలగించాలి. పై పొరనుతొలగించాలనుకుంటే ముందుగా రసాయన అవశేషాలు పోగొట్టడానికి నీటితో శుభ్రంగా కడగాలి.

# ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం

మాచర్ల రూరల్, మేజర్‌న్యూస్: మాచర్ల మండలంలోని చింతలతాండ, గన్నవరం గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జడ్పిటిసి మల్లుస్వామి, ఎంపీపీ తనయులు జూడిద శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రతి గడప వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్, ఎం.పి.టి.సి. సీత నాయక్ ,ఉమ్మడి గుంటూరు జిల్లా గొర్రెల పెంపకందారుల యూనియన్ చైర్మన్ జూడిద సైదులు,జగనన్న సురక్ష కన్వీనర్ వీరారెడ్డి,కొత్తపల్లి సర్పంచ్ జయప్రకాష్ రెడ్డి,కంభంపాడు గ్రామ పెద్దలు అరికట్ల చంద్రశేఖర్ రెడ్డి వార్డు వాలంటీర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి సాఫ్టాల్ పోటీలకు సెయింటాన్స్ విద్యార్థి ఎంపిక



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: ఈ నెల 18, 19, 20వ తేదీల్లో వెనిగండ్ల గ్రామంలో రాష్ట్రస్థాయి అండర్ 14 సాఫ్టాల్ ఆటల పోటీలు జరిగాయి. అనంతరం జాతీయస్థాయి సెలక్షన్స్ లో 13 జిల్లాలకు చెందిన 208 మంది క్రీడాకారులు పాల్గొనగా మాచర్ల సెయింటాన్స్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థి మత్తె భూపేంద్ర కుమార్ ఎంపికైనట్లు, చత్తీస్గఢ్ లో జరిగే జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ రాయల్ మేరీ వ్యాయామ ఉపాధ్యాయుడు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్యార్థి భూపేంద్ర కుమార్ ను అభినందించారు. అభినందించిన వారిలో సిస్టర్ రాయల్ మేరీ, కుమార్, ప్రతాప్, సంతోష్, వెంకట్, వినేష్, రత్న ప్రకాష్, వరప్రసాద్, చైతన్య, మణికంఠ, నాగేశ్వరరావు తదితర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్ సివి రామన్ వర్ధంతి



పెదకూరపాడు మేజర్ న్యూస్: భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ సేవలు అద్భుతం అని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కెవి రమణ అన్నారు . పెదకూరపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం సివి రామన్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కె.వి రమణ ముఖ్యదిగా పాల్గొని మాట్లాడుతూ తొలి భారతీయుడు భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ 1930 సంవత్సరంలో నోబెల్ బహుమతి అందుకున్న మేధావి సివి రామన్ అని గుర్తు చేశారు. శాస్త్రవేత్తల ఆశయాలను ప్రతి విద్యార్థిని విద్యార్థులు మేధావులు సివి రామన్ ఆశయాలకు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటి నాగరాజు రాధాకృష్ణ కాంతాయని నరేష్ మురళీధర్ రావు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర ఫౌండేషన్ వితరణ



చిలకలూరిపేట రూరల్, మేజర్ న్యూస్ మండలంలోని మురికిపూడి గ్రామానికి చెందిన జంగ్రాజుపల్లి మోజేష్ అనే యువకుడు ప్రమాదవశాత్తు మరణించాడు. విషయం తెలుసుకున్న వెంటనే జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా హుటాహుటిన మురికిపూడి లోని వారి స్వగృహం వెళ్లి భౌతికయాన్ని సందర్శించారు. వారి కుటుంబ సభ్యులకు పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆదిబాబు ,బుజ్జి , రమేష్ , వినోదు , మహేష్, మరియు మురికిపూడి గ్రామస్తులు పాల్గొన్నారు

# యూ టీ ఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్: యూ టీ ఎఫ్ పిడుగురాళ్ళ మండల కార్యవర్గం ఎన్నిక సోమవారం రాత్రి జరిగింది . పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ సారధి, రాష్ట్ర కౌన్సిలర్ ఖాసిం పీర , జిల్లా కోశాధికారి జేవిడి నాయక్ , ఆడిట్ కమిటీ కన్వీనర్ జమాల్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. వేదికగా యుటిఎఫ్ మండల మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలకు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ సారథి గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎప్పుడూ ముందుంటుందని, ఉపాధ్యాయ సమస్యలు ఉద్యమాల ద్వారానే పరిష్కారం అవుతాయని అందుకోసం అనునిత్యం యుటిఎఫ్ పోరాట మార్గాన్ని ఎంచుకుంటుందని తెలిపారు. అనంతరం పిడుగురాళ్ల మండల శాఖ నూతన కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించగామండల గౌరవ అధ్యక్షులుగా ఏస్ కే.మస్తాన్ వలి, అధ్యక్షులుగా ఏమ్ వి సాంబశివరావు ,సహాధ్యక్షులుగా ఏస్ కేబాజీ ,సహాధ్యక్షురాలుగా అర్ .రత్న కుమారి గారు,మండల ప్రధాన కార్యదర్శిగా షేక్ ఫిరోజ్ బాషా , మండల కోశాధికారిగా డీ .శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికున్నారు.నూతనంగా ఎన్నికైన మండల కార్యవర్గానికి మండలంలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు చంద్రశేఖర్ , పిడుగురాళ్ల మాచవరం మండల శాఖల బాధ్యులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓటు నమోదుపై విద్యార్థులకు అవగాహన




చిలకలూరిపేట, మేజర్ న్యూస్ పట్టణములోని వాసవి గ్రాండ్స్ లో డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఓటర్ల నమో దు అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్ర మములో నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి జి.వసంతబాబు అధ్యక్షత వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మములో మోడరన్ విద్యాస ంస్థల, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మములో విద్యార్థులకు ఓటు ప్రాముఖ్యతను, విలువ ను వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు వేయటం పౌరులుగా మన బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్ర మములో చిలకలూరిపేట పురపాలక సంఘ కమీష నర్ సి.హెచ్.గోవిందరావు, డిప్యూటీ తహశీల్దారు, శ్రీ యన్.రవికుమార్ , మోడరన్ కళాశాల ప్రిన్సిపాల్ జంగు సుభాని, టౌన్ ప్లానింగ్ సూపర్వైజ ర్ కె.సునీత, తహశీల్దారు కార్యాలయ సిబ్బంది, పట్టణ ఎన్నికల సూపర్ వైజర్లు, మోడరన్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎపి జగనన్న ప్రోగ్రాంలో ఎమ్మెల్యే బొల్లా



నూజెండ్ల మేజర్‌న్యూస్:- ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనా యుడు ఆధ్వర్యం లో కంభంపాడు సచివాలయం పరిధిలో వైఎపి జగనన్న ప్రోగ్రాంలో పాల్గొన్న నాయకులు వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ బత్తుల చిన్నబ్బాయి యాదవ్ ఎంపీపీ మేడమ్ జయరాం రెడ్డి నూజెండ్ల మండల పార్టీ అధ్యక్షుడు నక్క నాగిరెడ్డి సచివాలయం కన్వీనర్ గంధం బాలిరెడ్డి నూజెండ్ల సొసైటీ చైర్మన్ పొట్లపల్లి పిచ్చిరెడ్డి ఎంపీటీసీ జక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ములకలూరు సర్పంచి కంచర్ల బాబు, నాగిరెడ్డి పల్లె సర్పంచి పలిమి శేషయ్య, కంభంపాడు సీనియర్ నాయకులు పసుపులేటి కొండలు,అంజిరెడ్డి, గ్రామ సర్పంచి ఎంపీటీసీ గ్రామ నాయకులు కార్యకర్తలు అందరూ భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## బొప్పుడిలో కళ్ళజోళ్ళు పంపిణీ



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్ మండలంలోని బొప్పూడి గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడుదల రజిని ఆదేశాల మేరకు ఉచిత కళ్ళజోళ్ళ పంపిణీ జరిగింది. దాదాపు 100 మందికి ఈ కార్యక్రమంలో లబ్ది చేకూరింది. ముఖ్య అతిదిగా బొప్పూడి గ్రామ సర్పంచ్ రమేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శంకర్రావు, గ్రామ కార్యదర్శి కె. క్రాంతి , ఏఎన్ఎం హాస్పటల్ స్టాఫ్, బొప్పూడి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్లు తొలగింపు నోటీసులపై ఓటర్లు ఆందోళన

పెదకూరపాడు, మేజర్‌న్యూస్: నియోజ వర్గ పరిధిలోని అమరావతి మండలానికి చెంది న ఉంగుటూరు గ్రామానికి చెందిన 83 ఓట్లు అత్తులూరు గ్రామానికి చెందిన 130 ఓట్లు బి ఎల్ వో లు సర్వే చేసి స్థానికంగా ఉండటం లేదని ఉద్దేశంతో ఓట్లు తొలగించామని చెప్పటంతో మంగళవారం నియోజవర్గ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల పొలిటికల్ సమావేశం లో ప్రజా ప్రతినిధులు ఓటర్లు నియోజవర్గ ఎన్నికల అధికారి ఆర్వో దేశి రెడ్డి నాగజ్యోతికి మా ఓట్లు అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ ఎందు కు తొలగించారంటూ ఆందోళనకు దిగారు. ఆర్వో స్పందించి ఆయా మండ లంలోని అధికారులతో బిఎల్ఓ లతో మాట్లాడి వారి ఓట్లు ఉండే విధంగా సమ స్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ఓటర్లు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ నాయకులు అత్తిమల రమేష్ షేక్ జానీ మక్కిన సాగరు శేఖర్ రాజేశ్వరరావు రాంబాబు నెల్లూరు మల్లికార్జున సామ్రాజ్యం నాగమ్మ మల్లేశ్వరి రత్నం సుబ్బాయమ్మ వెల్లలచెరువు సురేష్ తదితరులు పాల్గొని ఆర్వో నాగజ్యోతికి బి ఎల్ వో లు పార్టీలు గాతీతంగా ఓట్లను ఉండే విధంగా సర్వే నిర్వహించి పనిచేయాలని వినతి పత్రం అందించారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు అచ్చం పేట క్రోసూరు అమరావతి బెల్లంకొండ తాసిల్దార్లు పద్మావతి క్షమారాణి జియా వుల్ హక్ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహణ




తుళ్లూరు మేజర్ న్యూస్ : విఐటి ఏపీ విశ్వవిద్యాలయంలో 56వ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు మంగళవారం నాడు జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ పద్మిని (లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం విశ్రాంత అధ్యాపకులు, తిరుపతిలోని ఎస్‌వీ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ మాజీ ప్రిన్సిపాల్) హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ స్వేచ్ఛా భారతదేశం కోసం స్వాతంత్ర్య పోరాటంలో గ్రంథాలయాల ప్రాముఖ్యత గురించి వివరించారు మరియు భారతదేశ స్వాతంత్ర్యం వైపు ప్రజలను ప్రేరేపించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషించాయని, ప్రజలలో పఠన అలవాట్లను మెరుగుపరచడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కిచెప్పారు మరియు ఈ రోజుల్లో ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ వనరుల ప్రభావంతో పఠన అలవాట్లు క్షీణించాయి మరియు సరైన అంశాన్ని ఎంపిక చేయడం నుండి పరిశోధనపై పరిశోధన స్కాలర్‌లు మరియు మార్గదర్శకులకు ఆమె కొన్ని విలువైన విషయాలు తెలియచేసారు. విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డా॥ ఎస్ వి కోటా రెడ్డి మాట్లాడుతూ, ఉన్నత విద్యలో విఐటి-ఎపి యూనివర్శిటీ లైబ్రరీ పాత్రను తెలియచేస్తూ యెన్ఐఆర్ఎఫ్ వంటి జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లో విశ్వవిద్యాలయం యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రను కూడా తెలియచేసారు. యూనివర్సిటీ లైబ్రేరియన్ డా॥ సిహెచ్. వీరాంజనేయులు IEEE-IEL, Elsevier Science Direct, Springer, Web of Science, Bentham Science మొదలైన వివిధ ప్రింట్ మరియు ఈ-జర్నల్స్ సబ్‌స్క్రిప్షన్‌లు మరియు విశ్వ విద్యాలయంలోని వివిధ విభాగాలకు సంబంధించి లైబ్రరీలో అందుబాటులో ఉన్న వివిధ ఈ-పుస్తకాలపై మాట్లాడారు. చివరిగా డా॥ వినిత్ సరోహా (కస్టమర్ కన్సల్టెంట్, ఎల్సేవియర్ సైన్స్ డైరెక్ట్ ) ద్వారా ఇ-బుక్స్, ఇ-జర్నల్స్ మరియు ఇ-డేటా బేస్‌ల పరంగా విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్‌లు మరియు ఫ్యాకల్టీ సభ్యులకు ఓరియెంటేషన్ సెషన్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. ఫోటో శీర్షిక: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తున్నముఖ్య అతిథిగా ప్రొఫెసర్ పద్మిని (లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ విభాగం నుంచి విశ్రాంత అధ్యాపకులు, తిరుపతిలోని ఎస్‌వీ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ మాజీ ప్రిన్సిపాల్) తోపాటు విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ డా॥ ఎస్ వి కోటా రెడ్డి , యూనివర్సిటీ లైబ్రేరియన్ డా॥ సిహెచ్. వీరాంజనేయులు

# రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన పౌరసమాజమే జగనన్న లక్ష్యం : బత్తుల



తాడికొండ మేజర్ న్యూస్ : క్రీడలు ఆరోగ్యంతో పాటు శారీరిక దారుఢ్యం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్ కుమార్ నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి లు పేర్కొన్నారు ఫిరంగిపురం లోని సెయింట్ పాల్స్ హై స్కూల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పై మంగళవారం జరిగిన అవగాహన సభలో వారు పాల్గొని మాట్లాడారు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అధికారులు నాయకులు బాధ్యతాయుతంగా విజయవంతం చేయాలని కోరారు విద్య వైద్యం వ్యవసాయం సంక్షేమంతో పాటు యువత ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు దీనిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు సంక్షేమ విద్యాబుద్ధులతో పాటు మానసిక ఎదుగుదలకు దృఢత్వానికి దోహదపడతాయని చెప్పారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసే ప్రతి ఆలోచన భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉంటుందని తెలిపారు ఆయన ప్రతిక్షణం ప్రజల బాగోగులు గురించి ఆలోచిస్తారని వెల్లడించారు గ్రామ స్థాయి నుండి మండల స్థాయి అక్కడి నుండి జిల్లా రాష్ట్ర స్థాయి వరకు ఎదగడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు ప్రతిభ గల వారిని ఈ కార్యక్రమం ద్వారా వెలికి తీయడం జరుగుతుందన్నారు 15 సంవత్సరాలు దాటిన వారందరూ ఈ క్రీడల్లో పాల్గొనే విధంగా అధికారులు నాయకులు ప్రోత్సహించాలని సూచించారు కార్యక్రమంలో జడ్పిటిసి దాసరి కత్తిరేనమ్మ ఎంపీపీ షహీలనర్గిస్ నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు మార్పుల శివరామిరెడ్డి బోర్ర వెంకటేశ్వర్రెడ్డి కొప్పుల శేషగిరి తాళ్లూరి వంశీకృష్ణ నాయకులు జేమ్స్ చిన్నయ్య పాలపాటి రఘు సర్పంచ్ మిల్కియా తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 8 నుంచి అంగన్వాడీల సమ్మెకుసిద్ధం



తెనాలి,మేజర్ న్యూస్:అంగన్వాడీ వర్కర్స్,ఆయాల సమస్యలు పరిష్కారం నిమిత్తం డిసెంబర్ 8 నుంచి సమ్మె చేయనున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు యూనియన్ నాయకుల మంగళవారం ఐసిడిఎస్ కార్యాలయ డిఈఓ దనలక్ష్మీ సమ్మె నోటీసు అందజేశారు.వారు మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు పరిష్కారం చేయాలని నాలుగున్నరేళ్లగా అనేక పోరాటాలు చేశామని, అయినా ప్రభుత్వం పరిష్కరించలేదని తెలిపారు.తెలంగాణ కంటే అదనంగా జీతం పెంచి ఇవ్వాలని,సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని, పెన్షన్‌తో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు ఐదు లక్షలు, హెల్పర్‌కు మూడు లక్షలు ఇవ్వాలని, 300 జనాభా దాటిన మినీ వర్కర్‌ను మెయిన్ వర్కర్ గా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని,డిమాండ్ చేస్తూ డిసెంబర్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు వెళ్తున్నామని తెలిపారు.సమ్మెకు ప్రజలు, లబ్ధిదారులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు మద్దతు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ అధ్యక్షురాలు ఏవిఎన్ కుమారి ,ప్రాజెక్ఠ లీడర్లు గంగపుష్ప హేమలత నిర్మల జ్యోతి సిఐటియు హుస్సేన్ వలి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సి.జి.హెచ్.ఎస్ పరిధిలోకి మంగళగిరి ఎయిమ్స్



గుంటూరు మేజర్ న్యూస్ : మంగళగిరిలోని ఎయిమ్స్ ని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకంలోనికి తీసుకువస్తూ హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ కార్యాలయం సోమవారం ఉత్తర్వులు జారీ చేసిందని ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ ఎక్సైజ్ పెన్షనర్స్ అసోసియేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు ఎయిమ్స్ సిజిహెచ్ఎస్ మధ్య ఒప్పందం కూడా జరిగిందని ఎక్సైజ్ పెన్షనర్స్ సంఘం నేతలు టి. వివేకానంద, గద్దె తిలక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్స్పెక్షన్ నిమిత్తం ఇటీవల గుంటూరు వచ్చిన సిజిహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ జి లక్ష్మణకు తన సంఘం చేసిన విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని మంగళగిరి ఎయిమ్స్ ను సిజిహెచ్ఎస్ ఎంపానల్డ్ హాస్పిటల్ గా ప్రకటించడం హర్షణీయమని అన్నారు. దీని కారణంగా సిజిహెచ్ఎస్ కార్డు ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్స్ కు స్వతంత్ర సమరయోధులకు మాజీ పార్లమెంటు సభ్యులకు సిజిహెచ్ఎస్ ఉద్యోగులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. కార్డు ఉన్న ఆంధ్రప్రదేశ్లోని ఏ ప్రాంతానికి చెందిన వారైనా ఎయిమ్స్ సేవలను వినియోగించుకోవచ్చు అన్నారు. వర్కింగ్ ఎంప్లాయిస్ కు రీయంబర్స్మెంట్ కోసం పెన్షనర్స్ కు ఉచిత సేవలు ఎయిమ్స్ లో లభిస్తాయి అని తెలిపారు. కార్డు హోల్డర్స్ కు అందుబాటులో ఉండే విధంగా చిన్న చిన్న సిజిహెచ్ఎస్ వెల్ నెస్ సబ్ సెంటర్ లను ఎయిమ్స్ లో ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. దీని ద్వారా అక్కడే సిజిహెచ్ఎస్ లెటర్ తీసుకొని అక్కడే వైద్య సదుపాయాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకంగా సిజిహెచ్ఎస్ అడిషనల్ డైరెక్టర్ కార్యాలయం అవసరమని ఆ కార్యాలయాన్ని విశాఖపట్నం కాకుండా విజయవాడ మంగళగిరి ప్రాంతాలలో నెలకొల్పాలని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి లేఖ రాయనున్నట్లు గద్దె తిలక్ తెలిపారు.

# విశ్రాంత రైల్వే ఉద్యోగి శరాబందిరాజు మృతి

**మహారాష్ట్ర,గోవా,ఒరిస్సా,కర్ణాటక రాష్ట్రాల్లో ఉద్యోగ విధులు**



తెనాలిరూరల్, మేజర్ న్యూస్ : రూరల్ మండలం కొలకలూరు గ్రామనికి చెందిన విశ్రాంత రైల్వే ఉద్యోగి,గ్రామ సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి తండ్రి చొప్పర శరాబందిరాజు(70)కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం సాయంత్రం మృతిచెందారు. ఈయన మహారాష్ట్ర, ఒరిస్సా, గోవా, కర్నాటక రాష్ట్రాలలో ఉద్యోగ సేవలందించారు. అప్పటికే టూ ఫారం పూర్తి చేసిన ఆయన వివాహం అనంతరం ఇంటర్,డిగ్రీ ఉన్నత చదువులు అభ్యసించి రైల్వే శాఖలో ఉద్యోగం పొంది పాయింట్స్ మెన్‌గా మొదలై క్యాబిన్ మెన్,అసిస్టెంట్ స్టేషన్ మాటర్ గ్రేడ్ వన్,అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ గ్రేడ్ టు,స్టేషన్ మాస్టర్, డిప్యూటీ స్టేషన్ సూపరింటెండెంట్ గా పని చేశారు. ఈయనకు భార్య,నలుగురు కమార్తెలు ఉన్నారు. మొదటి కుమార్తె న్యాయవాదిగా, రెండవ,మూడవ కుమార్తెలు టీచర్లగా,నాల్గవ కుమార్తె ప్రస్తుత గ్రామ సర్పంచ్‌గా ఉన్నారు.ఈయన ఎనిమిది భాషలు అనార్గలంగా మాట్లాడగలరు. ఈయన బౌతికాయానికి గ్రామంలో పలువురు నివాళులర్పించారు.

# ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల లాకులు వద్ద మంగళవారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మత్స్యకారుల సొసైటీ అధ్యక్షులు నడకుదురు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా శీనివాసరావు మాట్లాడుతూ అందరి సహకారంతో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవవేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. మత్స్యకారులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని కోరారు. సంఘం రాష్ట్ర సభ్యులు నడ. కుదురుయే గేశ్వరరావు మాట్లాడుతూ సొసైటీ పరిధిలో ప్రపంచ మత్స్యకారుల జెండాను. ఆవిష్కరించడం చాలా గొప్ప విషయం అన్నారు . మత్స్యకారులకు సంబంధించిన చట్టాలు మత్స్యకారులకు ఆటంకం కలిగించే విధంగా ఉన్నాయని ,ఈ చట్టాల కుసంబంధించి గతంలో రాష్ట్ర నాయకులు పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. పోరాటాల వల్ల కొన్ని జీవోలను రద్దు చేయడం జరిగిందన్నారు. అప్పటినుంచి ఇప్పటివరకు కొన్ని సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం కొత్తగా ఒక జీవోను తీసుకురావడంతో మత్స్య కార్మికులకు నష్టం వాటిల్లే విధంగా పరిస్థితులు కనిపిస్తున్నాయన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి తక్షణమే జీవోను రద్దుచేసి మత్స్యకారులకు సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొమ్మిడి వెంకటేశ్వరరావు సొసైటీ కార్యదర్శి కే సత్యనారాయణ ,లంకె శ్రీనివాసరావు, వల్లభనేని శేషగిరి, అవనిగడ్డ సాంబశివరావు, వెంకటేశ్వరరావు, పి. ఉమామ హేశ్వరరావు, శంకర్ వల్లభనేని సుబ్బారావు ,,బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు

# జేసీ సమీక్ష సమావేశం



మంగళగిరి మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టరు రాజకుమారి మంగళగిరి - తాడేపల్లి మునిసిపల్ కార్పొరేషన్ కు స్పెషల్ ఆఫీసర్ హోదాలో ఎంటి ఎంసీ అధికారులతో సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. అధికారులకు పలుసూచనలు తెలియజేసినారు. కార్యక్రమములో రాజకుమారి మాట్లాడుతూ ఎం టిఎంసీ పరిధిలోని అభివృద్ధి పనుల పురోగతిని గూర్చి అడిగి తెలుసుకున్నారు. అలానే పెండింగ్ లో ఉన్న రెవెన్యూ అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని, ఎటువంటి అలసత్వం చూపవద్దని అధికారులకు తెలియజేసినారు. తదుపరి ఓటర్ల జాబితాలో ఎటువంటి తప్పులు ఉండకుండా ఎన్నికల పనులను సమర్థవంతంగా చేయాలని, జంక్ క్యారెక్టర్లు లేకుండా చూడాలని మరియు ఒకే డోరు నెంబరు గల ఇంటిలో ఎక్కువ ఓటర్లు వున్నటువంటి ఓటర్లను గుర్తించవలసిన దిగా అధికారులకు తెలియజేశారు. బి ఎల్వోలు మరియు సూపర్వైజర్ లెవెల్ లో చాలా క్షుణ్ణంగా ఓటర్ల జాబితాను సరిచూసుకోనవలెనని చెప్పారు. అదేవిధంగా ఎంటిఎంసీ పరిధిలోని కొన్ని ఓటరు నమోదు క్లెయిములను స్వయంగా రాజకుమారి పరిశీలించారు.

## సదార్ కేంద్రంలో ఉచిత ఆరోగ్య శిబిరం



తెనాలి,మేజర్ న్యూస్: బయోటిక్ డే సందర్భంగా జేఎంజే స్వదార్ కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,హ్యాపీ మల్టీ స్పెషాలిటీ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు సంయుక్తయంగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. స్వధార కేంద్రం సందు గల వారిని పరీక్షలు జరిపి వారికి అవసరంమైన మందులు ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ముమ్మనేని భానుమతి మాట్లాడుతు స్వధార కేంద్రంలో వారికి ఏమైనా అవసరం ఉంటే తాము ఆదుకుంటాం అన్నారు. డాక్టర్ పవని ప్రియాంక మాట్లాడుతు ఈ హెూమ్ లో వారు తీసుకో వలిసిన జాగ్రత్త లు తెలియ చేస్తూ వారికి ఆరోగ్యపరంగా ఏమైనా అవసరమైతే తమ హాస్పిటల్ కి వచ్చి సేవలు ఉచితంగా పొంద వచ్చు అని తెలిపారు. ప్రియదర్శిని కాలేజీ హెచ్ఓడి లావణ్య తమ జన్మదినం వీరి మధ్యలో జరుపుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని కాలేజీ సిబ్బంది లావణ్య ,అఖిల్, రాజు నాయ క్, చందన ప్రియ, కళ్యాణి,హ్యాపీ హాస్పిటల్ సిబ్బంది,సాంబయ్య, నందు,స్వ దార హెూమ్ నిర్వాకులు కోశాధికారి నాళ్లం శ్రీమన్నారాయణ మూర్తి పాల్గొన్నారు.

## తాడికొండ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ



తాడికొండ మేజర్ న్యూస్: తాడికొండ గ్రామంలో భవిష్యత్తుకు గ్యారంటీ అని తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టో పై అవగాహన కలిగిస్తూ తాడికొండ గ్రామంలో కంతేరు రోడ్డు చెంచుకాలనీ నందు ఈ రోజున ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికి ప్రచారం చేస్తూ పాంప్లెట్ పంచిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు అలానే ఓటర్ లిస్టును పరిశీలిస్తూ కొత్తగా ఓటు నమోదు అయినదో లేదో ఎవరైనా ఓటు తీసివేసారేమో అని అలానే ఎవరైనా కొత్తగా ఓటు నమోదు కావాల్సి ఉంటే ఫామ్ సిక్స్ అందిస్తూ వారికి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు నూతక్కి సుబ్బారావు ఆరుమళ్ళ పోలా దనేకుల హరిబాబు ధనేకుల చిన్న మొగిలి గోపి కంచర్ల నాగయ్య కొమరగిరి మల్లేశ్వరరావు బాణాల శేషయ్య కందుల రామారావు కాసింశెట్టి సదా రఫీ బుడే బాబు మొవ్వ రవి ఎర్రమనేని శివ తదితరులు పాల్గొన్నారు.

## ఈ చలాన్ స్కామ్ లో ఒకరు అరెస్ట్



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: ఈ చలానా స్కాం సంబంధించి కమిరెడ్డి అవినాష్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు గుంటూరు రేంజ్ ఐజి బాలరాజు తెలిపారు. అరెస్టు వివరాలును మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 27 జూన్ 2018 న ఈ చలాన్ స్కాంకి సంబంధించిన ముద్దాయిని అరెస్ట్ చేశాం. ఈ చలాన్ స్కాం లో మొత్తం 37 కోట్ల రూపాయల నగదు చోరీ జరిగినట్లు గుర్తించాం. మిరెడ్డి అవినాష్ నీ అదుపులోకి తీసుకొని విచారిస్తే అతనితో పాటు మరొకరు ఈ స్కాం లో ఉన్నట్లు గుర్తించాం. ప్రజల నుండి ఈ ఛలానా పేరుతో వసూలు చేసిన నగదు మొత్తాన్ని అమెజాన్ క్లౌడ్ సర్వీసెస్ లో ఇన్వెస్ట్ చేసి సుమారు 58 కంపెనీ లకు ఈ సర్వీసెస్ నీ అందించేవారు. క్లౌడ్ సర్వీసెస్ మొత్తం వాల్యూ సుమారుగా రూ.13 కోట్ల రూపాయలు. మిగిలిన డబ్బుతో హైదరాబాద్ లో స్థలాలు, ఆస్తులు కొనుగోలు చేశారు. డేటా ఎవాల్వింగ్, రేజర్ పీయా సంస్థలకు ఈ స్కాం లో అనుబంధం ఉంది అని గుర్తించి ఆ రెండు సంస్థలను మూసి వెయ్యటం జరిగింది. డిజిపి విషయం మీద దృష్టి సారించి ఇంటర్నల్ ఎంక్వైరీ కమిటీ నీ వేసి త్వరితగతిన ముద్దయిని అరెస్ట్ చేశారు. ఈ చలాన్ స్కాం లో మాయం చేసిన నగదు లో నుంచి మొత్తం రూ.25 కోట్ల రూపాయలను రికవరీ చేశామని ఐజి వివరించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్, విభాగం ఏఎస్పి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఏ ఎన్ యూ లో ఆర్కిటెక్చర్ భవనం ప్రారంభం



మంగళగిరి మేజర్ న్యూస్: ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నూతనంగా నిర్మించిన యూని వర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ భవనాన్ని మంగళవారం రాజ్యసభ సభ్యులు, పార్లమెంటు స్టాండింగ్ కమిటీ చైర్మన్ వి. విజయ్ సాయి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన నూతన భవనాన్ని ప్రారంభించి గదులను పరిశీలించారు. పూర్తి సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఈ కళాశాల ఎంతో సుందరంగా నిర్మించినట్లు ఆయన వీసి రాజశేఖర్ ను అభినందించారు. అనంతరం జరిగిన ధన్యవాద తీర్మాన కార్యక్రమానికి విచ్చేసిన విజయసాయిరెడ్డి విద్యార్థులను, అధ్యాపకులను, అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. విశ్వవిద్యాలయాల నుంచి భవిష్యత్తు దేశ నాయకులు పాలకులు తయారవ్వాలని అందుకు వనత విద్యను కేంద్రంగా చేసుకొని రాణించాలని సూచించారు. భారతదేశం ప్రపంచ దేశాల కంటే ముందుగానే విశ్వవిద్యాలయాలను నెలకొల్పిందని అవి నలంద, తక్షశిల అన్నారు. వాటిల్లో విదేశీ విద్యార్థులు విద్యను అభ్యసించినట్లు పేర్కొన్నారు. క్రీస్తు పూర్వమే భారతదేశం ఉన్నత విద్యను ప్రపంచానికి పరిచయం చేసిందన్నారు . ఇక్కడ విదేశీ విద్యార్థులకు గణనీయమైన విద్య అవకాశాలను కల్పించినట్లు పేర్కొన్నారు. కానీ నేటి రోజుల్లో భారతదేశ విద్యార్థులు విదేశాలు వెళ్లి చదువుకోవటం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం చాలా దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ఎందుకంటే ప్రపంచానికి విశ్వవిద్యాలయాలను పరిచయం చేసిన భారత దేశ విద్యార్థులు నేడు ఇతర దేశాలకు వెళ్లి చదువుకోవటం పట్ల ఒకింత బాధను వ్యక్తం చేశారు. ఇందుకు దేశంలోని విద్యావేత్తలు, రాజకీయ నాయకులు, అధికారులు, అధ్యాపకులు కూడా ఆత్మ పరిశీలన చేసుకోవాలని మన విద్యా వ్యవస్థలో ఉన్న ప్రమాణాలు విదేశీ విద్యార్థులను ఎంతమేర ఆకర్షిస్తున్నాయో గమనించుకోవాలని సూచించారు. ఇప్పటికైనా విద్యావ్యవస్థలో ప్రమాణాలను మెరుగు పరచుకొని రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. భారతదేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందు చూపుతో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థకు ప్రాథమిక మధ్యమిక వ్యవస్థలో ప్రమాణాలు పెంచినట్లయితే ఉన్నత విద్యలో అత్యున్నత స్థాయిని అందుకుంటా రని సూచించారు. దీనిని గమనించిన సీఎం జగన్మోహన్ రెడ్డి ఆ విధంగా ప్రణాళికలు రూపొందించారని పేర్కొన్నారు. ఇందుకు నాడు నేడు కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాలు, కనీస అవసరాలు కల్పించి పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నారని గుర్తు చేశారు. అలాగే కళాశాల విద్యార్థులకు విద్యాదీవెన ద్వారా స్కాలర్షిప్ అందించి విద్యకు ఎవరు దూరం కాకూడదని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో జాబు మేళాలు నిర్వహించి నిరుద్యోగులను ఉద్యోగులుగా తీర్చిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టినట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం 1.25 వేల ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చిందని బిసి, ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు అధిక సంఖ్యలో ఉద్యోగాలు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఇప్పటివరకు గడిచిన నాలుగు న్నర ఏళ్లలో ఆరు లక్షల పదహారువేల వరకు ఉద్యోగాలను ఇచ్చినట్లు విజయసాయిరెడ్డి వివరించారు. ప్రతీ దేశ ఆర్థిక వ్యవస్థకు విద్యావ్యవస్థ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. మన ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉందని విద్యార్థులు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే క్రమంలో వెన్నెముకగా నిలవాలని సూచించారు. ఆర్కిటెక్చర్ అనేది మన జీవన గమనానికి మార్గం చూపేదని పేర్కొన్నారు. ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలకు దీటుగా ఆర్కిటెక్చర్ కళాశాల కూడా ఎదగాలని పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం త్వరలో నాక్ రిఅక్రిడేషన్ కు వెళుతుందని అందులో నాకు గుర్తింపు ఏ డబుల్ ప్లస్ సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. విజయ్ సాయి రెడ్డి అందించిన 50 లక్షల నిధులతో ఏర్పాటుచేసిన టెక్నాలజీ ఎక్సెన్స్ సెంటర్ ను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకొని వారి ఇన్నో వేటివ్ ఆలోచనలను సమాజ అభివృద్ధికి దోహదపడేలా చేయాలన్నారు. విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ శ్రీకొండ రమేష్ మాట్లాడుతూ ఆర్కిటెక్చర్ అనేది జీవన విధానంలో భాగమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ప్రొఫెసర్ పి. వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిద్దయ్య, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రమీలారాని, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల ప్రిన్సిపల్స్ ప్రొఫెసర్ సిహెచ్. స్వరూపారాని , ప్రొఫెసర్ కే. గంగాధర్, ఓఎస్డి ఆచార్య కే .సునీత, వర్సిటీ అధికారులు, పాలక మండలి సభ్యులు కన్నా మాస్టారు, పద్మ, వర్సిటీ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో వరి పంట రైతుల విలవిల







పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: స్వేదం చిందించి ఆరు గాలం కష్టించి పండించిన వరి వరి పంట చేతికి అందేదాకా రైతులు గుండెలు గుబిల్లు అంటున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు, భారీ వర్షాలు, తుఫానులు వంటి అకాల వర్షాలతో పంట నోటి దాకా వచ్చిన తరుణంలో రైతులను కృంగదీస్తున్నాయి. గత సంవత్సరం ఇదే సీజన్లో ప్రకృతి వైపత్యాలు తో వరి పంట పూర్తిగా నీటిలో నాని ధర పడిపోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం రైతులకు పరిహారం అంతంత మాత్రమే అందించింది. ఈ ఏడాది వంట కాలువలకు సకాలంలో మరమ్మతులు చేపట్టకపోవడం వల్ల వరి పొలాలకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పద్దారు. ఖరీఫ్ సీజన్లో వర్షాలు కురవకపోవడం తో రైతులు ఆయిల్ ఇంజన్లు ఏర్పాటు చేసుకొని సాగునీరు పంట పొలాలకు పెట్టుకోవాల్సి వచ్చింది. దీంతో రైతులకు అదనంగా పదివేల రూపాయలు భారం పడింది. దీనికి తోడు పంట పొలాలకు సకాలంలో సాగునీరు అందకపోవటంతో వరి పంట దిగుబడి 40 బస్తాల నుండి 30 బస్తాలకు పడిపోయింది. వారం రోజుల్లో వరి పంట కోత దశకు వచ్చింది. ఈ నేపథ్యంలో అకాల వర్షాలతో మంగళవారం కురిసిన వర్షంతో వరి కోతలు కోసిన రైతులు సమస్యల వలయంలో చిక్కుకున్నారు. అకాల వర్షాలు ఎలాంటి పరిస్థితికి దారితీస్తాయని రైతన్నలు సతమతమవుతున్నారు. కొంతమంది వరి యంత్రాలతో కోసిన ధాన్యమును రోడ్లపై రాశులు పోసి వర్షంతో ధాన్యంపై పట్టాలు కప్పారు. ఇదే సమయంలో ప్రకృతి వైపరీత్యాలు రైతులను మరింతగా ఆందోళనకు గురి చేస్తున్నాయి. ప్రతి ఏటా నవంబర్ నెలలో సంభవిస్తున్న ప్రకృతి విపరీత్యాలు, అకాల వర్షాలతో రైతుల గుండెల్లో రైళ్లు పరిగెదుతున్నాయి. పలుచోట్ల డెల్టాలో వరి కోత యంత్రంతో వరి నూర్పిల్లు ప్రారంభించారు. ఎకరానికి 2500 నుండి 3000 రూపాయల వరకు వరి కోతకు తీసుకుంటున్నారు. ధాన్యం ధర 75 కిలోల బస్తా 1700 రూపాయలు వరకు వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారు. ఈ ఏడాది ఎకరానికి కౌలు 20వేల నుండి 25 వేల రూపాయల వరకు చెల్లించాల్సి వచ్చిందని రైతులు వాపోతున్నారు. ధాన్యం 12 బస్తాలు కౌలు కింద చెల్లించాల్సి వస్తుంది. ఈ ఖరీఫ్ సీజన్లో ఎకరానికి పెట్టుబడి 35000 వరకు అయిందని రైతులు వాపోతున్నారు. ఏడాది కూడా వరి పొలాల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రానున్న రబీ సీజన్లో మొక్కజొన్న పంట వేయవద్దని వ్యవసాయ, ఇరిగేషన్ శాఖ అధికారులు రైతులకు సూచనలు చేస్తున్నారు. కేవలం మినుములు పెసలు పంటలు వేయాలని వ్యవసాయ అధికారులు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ఏడాది కూడా రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులకు కౌలు రైతు కార్డులు లేకపోవడం వల్ల బ్యాంకుల్లో రుణ సౌకర్యం పొందలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని కౌలు రైతు లకు కౌలు రైతు కార్డులు అందించాలని కోరుతున్నారు. కౌలు రైతు కార్డులు మంజూరు చేయాలి: ముద్ర బోయిన నాగేశ్వరరావు, పెదపాలెం. సంవత్సరాల తరబడి కౌలుకు భూములు సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని కౌలు రైతులకు కౌలు రైతు కార్డులు మంజూరు చేయాలి. ప్రభుత్వం కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. వెంటనే కౌలు రైతు కార్డు లేని వారికి కార్డులు అందజేయాలని కోరారు.

# గ్రామ సీమల అభివృద్ధి వైసీపీ ప్రభుత్వ లక్ష్యం : ఎంపీపీ భవనం పద్మలీల




పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: గ్రామ సీమల అభివృద్ధి ని లక్ష్యంగా పెట్టుకొని వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని పొన్నూరు ఎంపీపీ భవనం పద్మలీల అన్నారు.పొన్నూరు మండలం దొప్పలపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి?.. కార్యక్రమము లో పాల్గొన్న పొన్నూరు మండల అధికారులు. దొప్పలపూడిలో సంక్షేమ పథకాల బోర్డును ఎంపీపీ పద్మలీల, జడ్పిటిసి రమేష్, వైసిపి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పన దిశగా దొప్పలపూడి గ్రామాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా.... కొన్ని కోట్ల రూపాయలను గ్రామ ప్రజలకు నేరుగా , సంక్షేమ పథకాల ద్వారా గాని, వివిధ మౌలిక అభివృద్ధి కార్యక్రమాల ద్వారా అందజేశారు. ఇది ప్రజా ప్రభుత్వం. గత ప్రభుత్వాల్లో ఎన్నడూ లేని విధంగా మన జగనన్న ప్రభుత్వంలో పూర్తి పారదర్శకంగా సుపరిపాలన చేస్తూ అందరి మన్ననలు పొందుతూ అభివృద్ధియే మంత్రంగా కొనసాగుతున్న మన జగనన్న ప్రభుత్వం. ప్రతి కుటుంబంలో చిరునవ్వులతో కూడిన సంతోషాన్ని నీకు సంక్షేమ పథకాల ద్వారా ఇచ్చిన పరిస్థితి. ప్రతి ఇంటికి లబ్ది పొంది ఉంటే ఒక్కసారి ఆలోచించి మా ప్రభుత్వానికి సహకరించండి అనే దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డిని ఘంటా పదంగా ఈరోజు చెప్ప గలిగే పరిస్థితి ఉందన్నారు. ప్రతి వ్యక్తి మనసుతో ఆలోచించి మనకు జరిగిన మంచి గురించి ఆలోచించి తీసుకో వాల్సిందిగా పార్టీ మండల ప్రజా ప్రతినిధులు కోరారు. తదనంతరం ప్రతి గ్రామంలో పల్లె నిద్రలో మండల పార్టీ అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు, వైసిపి నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు జడ్పిటిసి కర్లపూడి రమేష్ బాబు, దొప్పలపూడి గ్రామ సర్పంచ్ కర్రి రమేష్, ఎంపీపీ భవనం పద్మ లీల, ఎంపీడీవో ఏ శ్రీనివాస రావు,పార్టీ మండల అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు, పొన్నూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మనోహర్,మండల పార్టీ బిసి ప్రధాన కార్యదర్శి దాసరి శివరామకృష్ణ, మండల మైనార్టీ సెల్ సర్దార్, గ్రామ నాయకులు కాలింత రమేష్, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ, మండల నాయకులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# అభివృద్ధి లో దేశానికే ఆదర్శంగా జగన్ పాలన : కత్తెర

తాడికొండ మేజర్ న్యూస్: అభివృద్ధికి మారుపేరు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయనను దేశం ఆదర్శంగా తీసుకుంటుందని ఆ పార్టీ తాడికొండ నియోజకవర్గం సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు మండల పరిధిలోని పాముల పాడు గ్రామంలో మంగళవారం వై ఎ పి నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి సురేష్ కుమార్ మాట్లాడారు వైసిపి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయటం జరిగిందన్నారు గడిచిన నాలుగున్నర సంవత్సరాలు కాలంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయటం జరిగిందన్నారు దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి ఆంధ్రప్రదేశ్లో జరిగిందని కొనియాడారు చేయూత పథకం అమ్మ ఒడి




విద్యా దీవెన రైతు భరోసా మొదలైన పథకాల గురించి వివరించారు ఎన్నికల సమీపిస్తున్న వేళ అలవి కాని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేసే నాయకులు వస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. గడపగడపకు నిర్వహించిన కత్తెర ... అనంతరం ఆయన గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర ˇమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసు కురావాలని కోరారు వాటిని పరిష్కరిస్తా మని వెల్లడించారు. కార్యక్రమంలో సర్పంచ్ బిక్కు శివరామకృష్ణ పార్టీ మండల అధ్యక్షులు బి వెంకటేశ్వర రెడ్డి జె సి ఎస్ కన్వీనర్ తాళ్ల శ్రీనివాసరెడ్డి మాజీ ఎంపీపీ బండ్ల పున్నారావు మార్కెట్ యార్డ్ చైర్మన్ చిమట పూర్ణచంద్రరావు కొమ్మినేని రామచంద్ర రావు కొండ మోహన్ పరుచూరి నారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు

# లే అవుట్ లకు అనుమతులు తప్పనిసరి : కమిషనర్ కీర్తి చేకూరి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రైవేట్ వెంచర్లు లేదా లే అవుట్లు తగిన అనుమతులతోనే ఏర్పాటు చేసుకోవాలని, లేకుంటే పట్టణ ప్రణాళిక అధికారులు తొలగింపు చర్యలు తీసుకుంటారని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ వాసవి నగర్ లో అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న లే అవుట్, శ్రీనగర్ లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసిన అపార్ట్మెంట్ లను తనిఖీ చేసి తదుపరి అనుమతు లపై సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమి షనర్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వెంచర్లు అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తే సంబందిత ప్లానింగ్ కార్యదర్శి, పట్టణ ప్రణాళిక అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వెంచర్ల రోడ్ వైడెనింగ్ పోర్షన్, అంతర్గత రోడ్ల వెడల్పు, ప్లాట్ల కొలతలు, మార్ట్ గేజ్ ప్లాట్లు, యుటిలిటి ఏరియా, ఎమిని టీస్ ఏరియా, ఓపెన్ స్పేస్, గ్రీనరి, డ్రైన్ల ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసు కొని నేరుగా తనిఖీ చేశారు. అనంతరం పట్టణ ప్రణాళిక అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే వెంచర్లకు అనుమతులు ఇవ్వాలని, తుది అనుమతుల కోసం తమకు పంపే ముందే ప్రణాళిక అధికారులు సదరు వెంచర్లను సమగ్రంగా పరిశీలించి, ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిబంధనల మేరకు లేని వెంచర్లకు అనుమతులు మంజూరు చేయబోమన్నారు. అనంతరం శ్రీనగర్ లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాన్ని పరిశీలించి, మాట్లాడుతూ నిబందనల మేరకు మాత్రమె నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబందనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఎల్.టి.పి.లు నూతనంగా బహుళ అంతస్తు భవనాలకు అనుమతుల కోసం ఆన్ లైన్ ద్వారా డిపిఎంఎస్ లో తప్పనిసరిగా నిర్దేశిత ధ్రువ పత్రాలు అప్ లోడ్ చేయాలని, లేకుంటే తదుపరి అనుమతులను నిలిపివేయడం జరుగుతుందన్నారు. మాస్టర్ ప్లాన్ ఎలైన్మెంట్ కాని, లేదా మాస్టర్ ప్లాన్ లో చేసిన భవన నిర్మాణాలకు ఆక్యుపెన్సీ అనుమతులు ఇవ్వబడవన్నారు. సెట్ బ్యాక్ పోర్షన్ లో, రోడ్ వైడినింగ్ పోర్షన్ లో ఎటువంటి నిర్మాణం చేసినా, నిర్ణీత ఎత్తు మించినా కూడా ఆక్యుపెన్సీ మంజూరు చేయబోమన్నారు. పర్యటనలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, టిపిబిఓ రసూల్, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కుల గణనపై అవగాహన కల్పించి సర్వే చేపట్టాలి :డిపిఓ శ్రీదేవి



తెనాలి,మేజర్ న్యూస్:సామాన్య ప్రజలకు కుల గణనపై అవగాహన కల్పించి సర్వే చేపట్టాలని జిల్లా పంచాయతి అదికారి శ్రీదేవి అన్నారు.మంగళవారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో సచివాలయ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డిపిఓ శ్రీదేవి మాట్లాడుతూ నిర్వహించే కుల గణన సర్వేను ఎటువంటి తప్పిదాలు లేకుండా సమగ్రంగా పూర్తి చేయాలన్నారు.కులగణన సర్వే ఈనెల 27వ తేదీ నుండి వారం రోజుల పాటు జరుగుతుందని,సర్వే సమయంలో ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండాలని ప్రస్తుత సర్వేలో ప్రజల ఆర్థిక,సామాజిక స్థితిగతులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.తెనాలి కమిషనర్ జస్వంతరావు మట్లాడుతూ కుటుంబ సభ్యుల విద్య, ఆర్థిక, సామజిక, కులం, ఉపకులం వివరాలను కులగణన ప్రత్యేక యాప్లో పొందుపరచాలని సూచించారు.కులగణనకు సంబంధించి ప్రజలు అపోహలు పడకుండా సర్వేకు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ అప్పలరాజు ప్లానింగ్ అధికారులు,పంచాయతీ కార్యదర్శిలు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# 8 నుండి సమస్యల పరిష్కారం కోరుతూ నిరవధిక సమ్మెకు పిలుపు



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు ) ఆధ్వర్యంలో మంగళవారం పొన్నూరు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద వచ్చే నెల 8వ తారీఖున అంగన్వాడి నిరవధిక సమ్మె నోటీసును ప్రాజెక్ట్ అధికారిణి ఎస్. వెంకటరమణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పిడి. విజయలక్ష్మి మాట్లాడుతూ దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న వేతనాలను పెంచాలని గ్రాడ్యుటి అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్రం కన్నా అదనంగా వేతనాలు పెంచాలని రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5 లక్షలకు పెంచాలని ఆఖరి వేతనంలో 50 శాతం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతర సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ డిసెంబర్ 8న నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు సుకన్య, కార్యదర్శి రత్న మంజుల, చేబ్రోలు నాయకులు రాధా, పెదకాకాని కనకవల్లి, కృష్ణకుమారి ,ఏ అనురాధ ,డి పద్మజ పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ క్యాంప్



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: పొన్నూరు పట్టణంలోని భవితా కేంద్రంలో మంగళవారం ఫిజియోథెరపీ క్యాంపు జరిగింది. ఈ క్యాంప్ లో డాక్టర్. ప్రియదర్శిని పాల్గొని ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఫిజియోథెరపీ చేశారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రతి మంగళవారం భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ క్యాంప్ లు నిర్వహిస్తామని ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు తప్పనిసరిగా ఫిజియోథెరపీ చేయించాలని ఆమె సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఫిజియోథెరపీ క్యాంప్ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవితా కేంద్రం ఉపాధ్యాయురాలు బి విజయ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ పాల్పడిన వ్యక్తి అరెస్ట్




గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్: మహిళల మెడల్లో గొలుసులు అపహరిస్తున్న నరసింహ అనే వ్యక్తిని నల్లపాడు పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. అరెస్ట్ వివరాలను సీఐ రాంబాబు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. గుంటూరు నగరం గాలి కాలనీ చెందిన ఇతను...ఏటి అగ్రహారం 8వ లైన్ కి చెందిన మహిళ, హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన ఒక మహిళ మెడలో బంగారు గొలుసులు అపహరించుకుపోయాడు. ఇతని నుంచి 39 గ్రాముల బంగారు ఆభరణాలు (సుమారు రూ.2 లక్షలు) స్వాధీనం చేసుకున్నట్లు సీఐ చెప్పారు. సమావేశంలో ఎస్ఐ అశోక్, హెచ్ సి సుబ్బారావు, కానిస్టేబుల్ జాన్ సైదా తదితరులు పాల్గొన్నారు.



## తురకపాలెంలో కులగనన

మాచవరం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కులగనన కార్యక్రమంలో భాగంగా మాచవరం మండలం తురక పాలెంలో కులగణన కార్యక్రమం జరిగింది. గ్రామాలు అన్ని సామాజిక వర్గాలకు చెందిన తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ సిహెచ్ సింగరయ్య, జడ్పిటిసి జై శివయాదవ్.. ఎంపీపీ దారం అమ్ములమ్మ లక్ష్మీరెడ్డి, రాష్ట్రసర్పంచుల ఫోరం ఉపాధ్య క్షులు ఈ గ్రామ సర్పంచ్ షేక్ అల్లాబక్ష మాచవరం ఎంపీడీవో వరప్రసాద్ తోపాటు కార్యాలయం సిబ్బంది సచివాలయం అధికారులు సిబ్బంది వాలంటీర్లు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మండల అధ్యక్షునిగా రాజారావు



దాచేపల్లి మేజర్‌న్యూస్: యుటిఎఫ్ మండల అధ్యక్షునిగా పి రాజారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఎన్నిక జరిగింది. సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి పల్నాడు జిల్లా కార్యదర్శి విజయ సారథి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజయసారథి. మాట్లాడుతూ ఉపాధ్యా యుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని వ్యాఖ్యానించారు ఉపాధ్యాయులకు సంబంధించిన అనేక పెండింగ్ సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం చేస్తుందని దుయ్యబట్టారు. నూతన కార్యవర్గంలో గౌరవాధ్యక్షులుగా ఎన్ యేసయ్య, సహాధ్యక్షుడుగా ఎస్ కే నాయకులు, ప్రధాన కార్యదర్శిగా టీ ఆనంద కుమార్, కోశాధకారిగా అధికారిగా జీవి శ్రీనివాసరావు, సహాధ్య క్షురాలుగా బియ్యం రత్నకుమారి మహిళా కార్యదర్శులు గా జి.స్వరూపదేవి సిహెచ్.వెంకటరమణ జి.సీత అదనపు కార్యదర్శిగా వి.సుబ్బలక్ష్మి, జిపిఎస్ కమిటీ అధ్యక్షులుగా డి.కొండలు, కన్వీనర్‌గా యామినిదేవి నియమితులయ్యారు. జిల్లా కార్యదర్శి వి నాగేశ్వరావు, జి శాంతారావు, వెంకట్రావు, సుధాకర్‌రెడ్డి, మోజెస్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుపై రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోగల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం జరిగింది. ఓటరు నమోదు అధికారి జి.వసంతబాబు ఈ సమావేశం లో మాట్లాడారు. ఈ సమావేశంలో భాగ ంగా నవంబర్ 14 నుండి 20 వరకు జరిగిన ఓటర్ల జాబితా దరఖాస్తులు మరియు అభ్యంతరములు, చేర్పులు, తొలగింపులు, సవరణల గురించి చర్చించారు. డిసంబర్ 9 వరకు నూతన ఓటర్లు దరఖాస్తు చేసుకొనుటకు అవకా శము ఉందని, ఈ లోపు వచ్చిన చేర్పులు, తొలగింపులు, మార్పులకు సంబంధించిన దరఖాస్తులు డిసంబర్ 26 లోపు విచారణ చేసి ఆన్‌లైనులో నమోదు చేయటం జరుగుతుందన్నారు. జనవరి 5న తుది జాబితా ప్రచురించబడు తుందన్నారు. ఈసమావేశంలో అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు మూడు మండలాల తహాశీల్దార్లు, చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో రాజకీయ పార్టీల ప్రతి నిధులు, తెలుగుదేశంపార్టీ తరపున మురకొండ మల్లికార్జునరావు, వై.ఎస్.ఆర్.సి.పిపార్టీ తరపున విడుదల శేషగిరిబాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌పార్టీ తరపున ఏం.రాధాకృష్ణ, జనసేన తరపున షేక్ సుబాని, బి.ఎస్.పిపార్టీ తరపున యన్. కోటేశ్వరరావు, ఐఎల్‌పి తరుపున కోటేశ్వ రరావు, బిజెపి తరఫున ఏ.లక్ష్మణ్ తదితరులున్నారు.

# ‘32వవార్డులో గడపగడపకు మన ప్రభుత్వం’

వినుకొండ మేజర్‌న్యూస్: పది సంవత్సరాలపాటు వినుకొండ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్న మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అసమర్ధత వల్లే ఒక్క అభి వృద్ధి పని కూడా నియోజకవర్గంలో జరగలేదని విను కొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు విమర్శిం చారు. పట్టణంలోని 32వ వార్డు విష్ణుకుండి నగర్ లో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆయన పట్టణంలోని అధికారులు అందరితో కలిసి పాల్గొన్నారు. ఇల్లులు తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి ఆయన తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ, తాను అభివృద్ధి చేశాననే ధైర్యంతో ప్రజల ముందుకు వచ్చినట్లు శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గత ప్రభుత్వ హ్యంలో విష్ణుకుండి నగర్ లో మంచినీరు లేక ప్రజలు అల్లాడిపోయిన విషయాన్ని వారు గుర్తు చేసుకోవాలని కోరారు. అప్పటి ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ట్యాంకర్లతో మురికి నీరు తోలేరని ఎద్దేవా చేశారు. అప్పట్లో కాల్వకట్ట రోడ్లపై కంపచెట్లు పెరిగి చనిపోయిన కుక్కల్ని పందుల్ని వేయడం ద్వారా విష్ణుకుండి నగర్ కు దుర్వాసన వచ్చేదని విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాల్వకట్ట రోడ్లపై నడుస్తుంటే హైదరాబాద్, సికింద్రాబాద్‌కు మధ్య ఉన్న ట్యాంక్ బండ్ గుర్తొస్తుంది అన్నారు. కుల మతాలకు పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసిన తనకు ఓటు వేయమని అడిగే హక్కు ఉందని చెప్పారు. వినుకొండ ప్రజలను సంత కుటుంబ సభ్యులుగా చూస్తున్నామన్నారు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారిగా తనను చూడటానికి కూడా ఇష్టపడని మహిళలు మంచినీరు ఇచ్చి గౌరవిస్తున్నారని, వినుకొండ మంచి నిలిచిన మొనగాడు వల్ల బ్రహ్మనాయుడు అని మహిళలు తెలుపుతున్నార న్నారు. గాయత్రినగర్‌లో గతంలో కూడా చెరువు ఉండేదని నేడు దానిని అభివృద్ధి చేసిన తనకు జీవి ఆంజనేయులకు ఉన్న తేడాను ప్రజలు గమనించాలని కోరారు. పట్టణంలో మంచి నీటి సమస్య జీవి ఆంజనేయులు ఎందుకు పరిష్కరించలేదని, ఘాట్ రోడ్ నిర్మాణం ఎందుకు చేపట్టలేదని, శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఎందుకు నిర్మించలేదని, గిరి ప్రదక్షిణ రోడ్డు ఎందుకు నిర్మించలేదని వంద పడకల ఆసుపత్రి ఎందుకు నిర్మించలేదని స్టేడియం ఎందుకు నిర్మించలేదని కూరగా యల మార్కెట్ ఎందుకు నిర్మించలేదని రైల్వే అండర్ ప్రాసెస్ బ్రిడ్జి ఎందుకు నిర్మించలేదు జీవి ఆంజనేయులు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కోరారు. నియోజకవర్గంలో 82 గ్రామ సచివాలయాలు 82హెల్త్ సెంటర్లు 82రైతు భరోసాకేంద్రాలు తాను నిర్మిం చానని చెప్పుకునే ధైర్యం తనకుందన్నారు. కుల మతాలకు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసిన తనకు సహకరించాలని విష్ణుకుండి నగరవాసులను ఎమ్మెల్యే బొల్లా కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీలో నూతన చేరికలు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: మాచర్ల నియోజక వర్గం కారంపూడి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వారు టీడీపీ ని వీడి మంగళవారం వైసీపీలో చేరారు.

వారికి ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా వై.యస్.అర్.సి.పి అధ్యక్షులు & పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ జంగా



మాచవరం మేజర్‌న్యూస్: ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మాచవరం మండలంలో పర్యటించి పలు కుటుంబాలను కలిసి వారిని పరామర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి మండలం లోని రేగులగడ్డ గ్రామ, చెన్నాయపాలెంలో పర్యటనలో మంగళవారం రాత్రి ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకుని వివిధ కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించారు. నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, వారికి ఏమైనా సమస్యలు ఉన్న పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అడుదాం ఆంధ్ర పోటీలు విజయవంతం చేద్దాం: ఎంఈఓ




పెదకూరపాడు మేజర్‌న్యూస్: అన్ని గ్రామ సచివాల యాలలో ఆడుదాం ఆంధ్ర పోటీలను విజయంతో చేయాలని ఎంఈఓ సత్యనారాయణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహణపై మండలస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ డిసెంబర్ 15 నుంచి 20వ తేదీ వరకు సచివాలయం స్థాయిలో పోటీలు జరుగుతాయని అన్నారు డిసెంబర్ 21 నుంచి జనవరి 4వతేదీ వరకు మండల స్థాయిలో పోటీలు జరుగుతా యని జనవరి ఐదు నుండి 10 వరకు నియోజవర్గ స్థాయి జనవరి 11 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయని అన్నారు ముఖ్యంగా ప్రతి ఒక్కరు క్రీడాపూర్తిని పెంపొందిం చేందుకు జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్ర మాన్ని రూపొందించారని అన్నారు. ఎంపీడీవో నరసింహారావు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుంచి ఆయా సచివాలయం కార్యాలయంలో క్రీడల్లో పాల్గొనే వారు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుందని ఈ అవకాశాన్ని అన్ని గ్రామప్రజలు సద్విని చేసుకోవాలని ఆయన అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమనయంతో పనిచేసే పోటీలు నిర్వహించాలని కోరారు అనంతరం విద్యార్థిని విద్యార్థులచే ఆడుదాం ఆంధ్ర క్రీడలపై పెదకూరపాడు పురవీధుల్లో ర్యాలీ నిర్వ హించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కెవి రమణ నాగేశ్వరరావు నాగరాజు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి పద్మశ్రీ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ పరిధిలో పలుచోట్ల జరిగిన జగనే ఎందుకు కావాలి?



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో “ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి” కార్యక్రమాన్ని పట్టణం లోని అన్ని వార్డులో, గ్రామాలలో సచివా లయ పరిధిలో నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని అన్నారు. పట్టణంలోని 10 వార్డు గుర్రాల చావడి సచివాల పరిధిలో నిర్వహించిన కార్యక్ర మంలో వారు పాల్గొని మాట్లాడారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని మురికిపూడి, లింగరావుపాలెం, నాదెండ్లలో ఈ కార్యక్రమం జరిగింది. చిలకలూరిపేట రూరల్ మండలం మురి కిపూడి-1 గ్రామ సచివాలయం పరిధి ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో 22 కోట్ల 55 లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందచేయడం జరిగిందని అధికారులు తెలిపారు. యడ్లపాడు మండలం లింగారావు పాలెం గ్రామ సచివాలయం పరిధి ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో 33కోట్ల 20 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందచేయడం జరిగిందన్నారు. నాదెండ్ల మండలం నాదెండ్ల -1 గ్రామ సచివాలయం పరిధి ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో 28 కోట్ల 25 లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందచేయడం జరిగిందని సచివాలయ అధికారులు తెలిపారు. ఆ అలాగే పట్టణంలోని 10వ వార్డు గుర్రాల చావిడి సచివాలయం పరిధి ఈ నాలుగున్నర సంవత్సర కాలంలో 22 కోట్ల12లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందచేయడం జరిగిందన్నారు. చిలకలూ రిపేట పట్టణం 8వ వార్డు సచివాలయం పరిధి ఈ నాలుగున్నర సంవత్సరకాలంలో 12కోట్ల40లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందచేయ డం జరిగిందని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపి నాయకులు, మార్కెట్, మునిసిపల్ చైర్మన్లు, జెడ్పీటీసీలు, ఎంపిపిలు, జేసిఎస్ కన్వీనర్‌లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, పట్టణ, మండల, సొసైటీ అధ్యక్షులు, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.